

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

## ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

గురువారం | 7 | ఆగస్టు | 2025 | పేజీలు : 16




# మద్యం షాపులకు ముందస్తు టెండర్లు..!

**సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, ఆగస్టు 06, మేజర్ న్యూస్,** రాష్ట్ర ప్రభుత్వం వైన్ షాపు లకు ముందస్తు టెండర్లు నిర్వహించనున్నట్లు లిక్కర్ వ్యాపారులలో చర్చ నెలకొంది. రెండేళ్ల కిందట అంటే 2023 నవంబర్ లో బీఆర్ ఎస్ హయాంలో వైన్స్ లకు సంబంధించి టెండర్లు నిర్వహించారు. వచ్చే నవంబర్ లో వాటి కాల పరిమితి ముగియనుంది. అ ప్పట్లో బీఆర్ఎస్ సర్కార్ కూడా ఎన్నికల ముందే ముందస్తు టెండర్లు నిర్వహించినట్లు వ్యాపారులే పేర్కొంటున్నారు. ప్రస్తుతం స్థాని క సంస్థల ఎన్నికలు ముందుండగా ఈ టెండర్లు నిర్వహించడం ద్వారా ఔత్సాహికుల్లో లిక్కర్ షా ప్ దక్కించుకోవాలనే పోటీ కనిపిస్తుందని , తద్వారా అధిక ఆదాయం లభిస్తుందని ప్రభుత్వం భావిస్తుండగా అధికారుల మాత్రం పంచాయతీ ఎన్నికలను సెప్టెంబర్ నెలాఖరు నాటికి పూర్తి చేయాల్సి ఉందని. మరో వైపు ఎంపిటీసీ మిగతా 2లో..

క్లస్టర్ పరిధిలో షాపుల మార్పు

ఏజెన్సీ ప్రాంత గ్రామాల్లో గ్రామ సభలు

తీర్మానాలు సేకరిస్తున్న అధికారులు

నవంబర్ వరకు గత షాపుల గడువు

కొత్త దుకాణాలు లేనట్టే... టెండర్ డిపాజిట్ ధర పెంపు?

ఈ సారి పెరగనున్న దరఖాస్తులు

## చారిత్రక ఆలయాలను అభివృద్ధి చేయాలి

కేంద్ర పర్యాటక, సాంస్కృతిక మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ ను మర్యాద పూర్వకంగా కలిసిన వరంగల్ ఎంపీ ,ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ

సానుకూలంగా స్పందించిన కేంద్ర పర్యాటక మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్



2 లో



## ఆయకట్టు రైతులు ఆందోళనలో ఉన్నారు

నాట్లు వేసి నష్టపోయే పరిస్థితి ఏర్పడింది

గతంలో ఒక్కసారి చెరువు నిండితే మూడు పంటలు పండేవి

రామప్ప దేవాదుల నీటిని గణప సముద్రానికి తరలించాలి

రైతులకు ఇబ్బంది లేకుండా చూడాలి

ప్రభుత్వం స్పందించి పంటలు పండేలా చూడాలి

మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

గణప సముద్రం సరస్సు నీటిమట్టాన్ని పరిశీలించిన బిఆర్ఎస్ నాయకులు

2 లో

## రైతులపై గ్రోమోర్ నిర్వాహకుల దౌర్జన్యం

యూరియా అడిగినందుకు రైతును కొట్టిన గ్రోమోర్ నిర్వాహకులు

యూరియా లేదంటూ బ్లాక్ లో అమ్మకం,

స్టాకు ఉన్నా కూడా లేదంటూ భుకాయింపు,

పట్టించుకోని అధికారులు



2 లో

## ఘోర రోడ్డు ప్రమాదం

కారు లారీ డీ ఒకరు మృతి



2 లో

## చారిత్ర క ఆలయాలను అభివృద్ధి చేయాలి


హనుమకొండ సూర్య ప్రతినిధి, ఆగస్టు 06, మేజర్ న్యూస్ సూర్య: ఉమ్మడి వరంగల్ జిల్లాలోని చారిత్రక ఆలయాలు, కాకతీయ వారసత్వ సంపదను పునరుద్ధరించాలంటూ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, గండ్ర సత్యనారాయణ, కె ఆర్ నాగరాజు, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య తో కలిసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య బుధవారం కేంద్ర పర్యాట, సాంస్కృతిక మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని పలు ఆలయాల అభివృద్ధిపై కేంద్ర మంత్రితో వారు సుదీర్ఘంగా చర్చించారు. తెలంగాణ రాష్ట్ర సంస్కృతి, ఆధ్యాత్మిక వారసత్వాన్ని భవిష్యత్ తరాలకు అందించాలంటే ఆలయాల పునరుద్ధరణ పనులు చేపట్టాల్సిన అవసరం ఉందని కేంద్ర మంత్రికి ఎంపీ వివరించారు. ఆలయ పునరుద్ధరణతో స్థానికంగా ఉపాధి అవకాశాలు కూడా పెరుగుతాయని తెలిపారు. ప్రధాన ఆలయాలకు కేటాయించాల్సిన నిధుల వివరాలను కూడా కేంద్ర మంత్రికి అందజేశారు. అందులో భాగంగా వరంగల్ వేయి స్తంభాల ఆలయంలోని కల్యాణ మండపం మరమ్మతులు, విగ్రహ ప్రతిష్టాపన, పార్కింగ్ మరియు శౌచాలయాల కోసం 75 కోట్లు, శ్రీ భద్రకాళి ఆలయంలోని మహా మండపం పునర్నిర్మాణం, పర్యాటక సదుపాయాల కోసం 100 కోట్లు, చిల్పూర్ లోని శ్రీ బుగులు వెంకటేశ్వరస్వామి ఆలయం (తెలంగాణ తిరుపతి) లోని భక్తుల వసతి గదులు, కొండపైకి రవాణా మార్గం కోసం 9.97 కోట్లు. భూపాలపల్లి జిల్లాలోని నపాక ఆలయం, కోటగుళ్లు, రెడ్డి గుడి ప్రత్యేక శిలలపై నిర్మితమైన ఆలయాల పునరుద్ధరణకు నిధులు కేటాయించాలని కోరారు. అలాగే వరంగల్ కోటలో ఉన్న 14 ఆలయాలకు పునరుద్ధరణ పనులకు నిధులు కేటాయించాలని ఎంపీ కేంద్ర మంత్రి కోరారు. మొత్తం 185 కోట్లతో ఆలయాల పునరుద్ధరణ పనులు చేపడితే వరంగల్ నగరం ఆధ్యాత్మిక, సాంస్కృతిక పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్ద పడుతుందని తెలిపారు. వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య విజ్ఞప్తుల పట్ల సానుకూలంగా స్పందించిన కేంద్ర పర్యాటక, సాంస్కృతిక మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ వరంగల్ ప్రాచీన ఆలయాలను ప్రసాద్ పథకం లో చేర్చనున్నట్లు హామీ ఇచ్చారు. ఈ మేరకు వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య ఎమ్మెల్యేలు కేంద్ర మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

## రైతులపై గ్రోమోర్ నిర్వాహకుల దౌర్జన్యం

పెద్దవంగర ఆగస్టు 6 (సూర్య న్యూస్): యూరియా అడిగినందుకు రైతును కొట్టిన సంఘటన మహబూబాబాద్ జిల్లా పెద్దవంగర మండల కేంద్రంలో బుధవారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే మోత్య తండాకు చెందిన భానోత్ శ్రీను తన వ్యవసాయ పనుల నిమిత్తం అవసరమైన అన్ని రకాల మందులు రెగ్యులర్ గా పెద్ద వంగరలోని మన గ్రోమోర్ నందు తీసుకుంటాడు. బుధవారం రోజున వివిధ రకాల మందులు పిచికారి చేయడానికి రూపాయలు 30,000 వేలు విలువ చేసే మందులు తీసుకున్నానని యూరియా అడిగితే స్టాకు ఉన్న లేదని నిర్వాహకులు చెబుతున్నారని బాధితుడు వాపోయాడు. యూరియా ఉన్నా కూడా ఎందుకు ఇవ్వడం లేదని రైతు ప్రశ్నించగా బానోతు శ్రీనును గ్రోమోర్ నిర్వాహకులు చితక్కొట్టారు. యూరియాను నిల్వ ఉంచుకొని అధిక రేట్లకు బయటకి విక్రయిస్తున్నారని రైతులు ఆరోపిస్తు గ్రోమోర్ ముందు కొద్దిసేపు ఆందోళన చేశారు. యూరియా నిల్వచేసి రైతులకు ఇవ్వకుండా అధిక రేట్లకు బయట విక్రయించుకుంటున్నారని, వ్యవసాయ శాఖ అధికారులు తనిఖీలు నిర్వహించకపోవడంతో యూరియా కోసం పెద్దవంగర మండలంలో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు ఎన్నిసార్లు అధికారులు తనిఖీలు చేసిన గ్రోమోర్ నిర్వాహకులు మాత్రం రైతుల గోడు పట్టించుకోకుండా సంపాదనే ధ్యేయంగా అధికరేట్లకు బ్లాక్ లో విక్రయించడం సరైనది కాదని, ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు చొరవ తీసుకొని గ్రోమోర్ నిర్వాహకులపై చర్య తీసుకోవాలని ప్రభుత్వ అధికారులను కోరారు.

## ఘోర రోడ్డు ప్రమాదం

### కారు లారీ ఢీ ఒకరు మృతి



గూడూరు ఆగస్టు 6 మేజర్ న్యూస్ (సూర్య ): మండలంలోని భూపతి పేట గ్రామపంచాయతీ సమీపంలో రహదారిపై నర్సంపేట గ్రామానికి చెందిన బూర అశోక్ కుమార్ 54 తన టీ ఎస్ 0 3 ఈ ఎల్ 4444 అను కారులో నర్సంపేటకు వెళ్లే క్రమంలో ఎదురుగా వస్తున్న ఒక టిఎస్ 29 టీబీ 97 78 అనే లారీని అతివేగంగా గుద్దడం వలన బూర అశోక్ అక్కడికక్కడే మృతి చెందారు లారీని అతివేగంగా గుద్దడం వలన మృతుడు అక్కడికక్కడే చెందడం జరిగిందని ఆక్సిడెంట్ ఘటనపై మృతుడి భార్య బూర ప్రవంతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు లారీ డ్రైవర్ ఏపూరి తిరుపతిరావు ఖమ్మం రూరల్ కి చెందిన వ్యక్తిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ బి గిరిధర్ రెడ్డి తెలిపారు.

# మద్యం షాపులకు ముందస్తు టెండర్లు...!

మొదటి పేజీ తరువాయి..

, జెడ్పిటీసీ , మున్సిపల్ ఎన్నికలను నిర్వహించాల్సి ఉంది. ఒక వేళ స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ ఆగస్టు నెలలోనే మొదలైతే అందుకు కనీసంగా మూడు నెలల సమయం పట్టనుందని, ఆ సమయంలో దు కాణాల టెండర్ల నిర్వహణ ఇబ్బందికరంగా మారే అవకాశం ఉంది. అందుకే గతంలో మాదిరిగానే టెండర్ల ప్రక్రియను ముందుగానే నిర్వహించాలని ఎౖజ్ శాఖ అధికారులు ఆలోచన చేస్తున్నట్లు తెలిసింది. అయితే ఇప్పటి వరకు ఉన్న పాత దుకాణాలకు మాత్రమే త్వరలో టెండర్ల కోసం షెడ్యూల్ జారీ చేసేందుకు ఎక్సైజ్ శాఖ కసరత్తు చేస్తుందని లిక్కర్ వ్యాపారులు పేర్కొంటున్నారు.

### క్లస్టర్ పరిధిలో షాపుల మార్పు...

ఆయ క్లస్టర్ పరిధిలో ఉన్న షాపులు ఏవైనా సక్రమంగా నడవడం లేదని దరఖాస్తు చేసుకుంటే ఆ క్లస్టర్ పరిధిలోనే ఒకే స్లాబ్ విధానం ఉన్న ప్రాంతానికి మద్యం షాపు ను మార్చుకునేందుకు అవకాశం ఇస్తారు. సాధారణంగా ఉమ్మడి జిల్లాలో క్లస్టర్ జనాభా ప్రకారం స్లాబ్ ను బట్టి షాపుల లైసెన్స్ ఫీజులను ఖరారు చేశారు. ఏదైనా ఒక షాపులో ఆ మేరకు అమ్మకాలు జరక్కపోతే ఆ క్లస్టర్ పరిధిలో ఆదే స్లాబ్ విధానం ఉన్న ప్రాంతానికి మార్చుకునేందుకు అవకాశం కల్పిస్తారు.

### గ్రామ సభలు...

ఏజెన్సీ ప్రాంత గ్రామాల్లో వైన్ షాపులు ఏర్పాటు చేసేందుకు తప్పని సరిగా పెసా యాక్ట్ ప్రకారం గ్రామ సభ తీర్మానం తీసుకోవాల్సి ఉంటుంది. ఇందుకు అనుకూలంగా తాజాగా ఎక్సైజ్ ఉన్నతాధికారుల నుండి ఆ శాఖ అధికారులకు మౌఖిక ఆదేశాలు అందినట్లు తెలుస్తోంది. ఈనెల 27 వరకు వాటి ని కమిషనర్ కు పంపించనున్నారు. దీని ద్వారా ప్రభుత్వం వైన్ షాపులకు ముందస్తు టెండర్ల నిర్వహణ కు సిద్దమవుతున్నట్లు లిక్కర్ వ్యాపారుల్లో చర్చ మొదలైంది.



### టెండర్ డిపాజిట్ ధర పెంపు?

టెండర్ డిపాజిట్ ధర పెంచే అవకాశాలు ఉన్నట్లు మద్యం వ్యాపారులు పేర్కొంటున్నారు. గతంలో టెండర్ లో పాల్గొనాలంటే దరఖాస్తుకు రూ. 2 లక్షలు డిడి చెల్లించాలనే నిబంధన ఉంది. ఈ డబ్బులు తిరిగి రాదు. ప్రభుత్వానికే దక్కుతుంది. అయితే ఈ సారి దరఖాస్తుల ధరను మరింతగా పెంచి ప్రభుత్వం ఆదనపు ఆదాయం సమకూర్చుకునే పనిలో పడింది. దరఖాస్తు ఫారం ధర రూ. 2 లక్ష ల నుంచి రూ. 3 లక్షల కు పెంచే అవకాశం ఉందని మద్యం వ్యాపారులు తెలిపారు. అయితే ఈ సారి కూడా మద్యం షాపులకు పెద్ద ఎత్తున దరఖాస్తులు వచ్చే అవకాశం ఉంది. గతంలో చాల మంది టీములుగా ఏర్పడి 10 నుండి 20 షాపులకు టెండర్లు వేశారు. షాపులు వచ్చిన వారి నుంచి రాని వారు చాలా మంది కొన్నారు. దాంతో ఈ సారి కూడా టెండర్లలో పాల్గొనేందుకు చాలా మంది సిద్దమవుతున్నారు.

# ఆయకట్టు రైతులు ఆందోళనలో ఉన్నారు

గణపురం రూరల్ ఆగస్టు 06 మేజర్ న్యూస్ సూర్య: ఆయకట్టు రైతులు ఆందోళనలో ఉన్నారనినాట్లు వేసి నష్టపోయే పరిస్థితి ఏర్పడిందని రామప్ప నుండి దేవాదుల నీటిని గణప సముద్రం సరస్సుకు తరలించాలని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం ఆయన కాకతీయులు నిర్మించిన గణప సముద్రం సరస్సు నీటి మట్టాన్ని బి ఆర్ఎస్ నాయకులతో కలిసి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వర్షా బావ పరిస్థితులపై ప్రభుత్వానికి ముందస్తు ప్రణాళిక లేకపోవడం వల్లే రైతులకు ఇబ్బంది ఏర్పడిందని ఈ వ్యవసాయ సీజన్ లో సరైన వర్షాలు పడకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోయే పరిస్థితి ఉందని ప్రస్తుతం సరస్సులో కేవలం 15 అడుగుల నీరు మాత్రమే నిల్వ ఉందని ప్రతిరోజు మిషన్ భగీరథ పథకం ద్వారా నాలుగు మండలాలకు నీటిని తరలిస్తుండడంతో ఆయకట్టు రైతులు ఆందోళనలో ఉన్నారన్నారని అన్నారు. ఈ వర్షాకాలం సీజన్ లో ఇప్పటివరకు భారీ వర్షాలు పడకపోవడంతో రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారని అడపాదడప పడ్డ వర్షాలకు రైతులు నాట్లు వేసుకొని సాగునీటి కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ప్రస్తుతం ఉన్న నీటిమట్టం కనీసం 15 రోజులకు కూడా సరిపోయే పరిస్థితి లేదని ఇప్పటికే రైతాంగం వేలాది రూపాయల పెట్టుబడి పెట్టి మరి నాట్లు వేసి నష్టపోయే పరిస్థితి కనిపిస్తుందన్నారు. రైతుల కష్టాన్ని దృష్టిలో ఉంచుకొని స్థానిక ఎమ్మెల్యే ఇరిగేషన్ శాఖ అధికారులు వెంటనే స్పందించి దేవాదుల నీటిని రామప్ప సరస్సు నుండి గ్రావిటీ కెనాల్ ద్వారా గణప సముద్రం సరస్సుకు తరలించాలని మాజీ ఎమ్మెల్యే గండ్ర డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట భూపాలపల్లి మాజీ కౌన్సిలర్ గండ్ర హరీష్ రెడ్డి, మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పోలుసాని లక్ష్మీనరసింహారావు, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు మోతే కరుణాకర్ రెడ్డి, కొండాపూర్ మాజీ ఎంపీటీసీ మండల అశోక్ రెడ్డి, బి ఆర్ఎస్ సీనియర్ నాయకులు కసిరెడ్డి వెంకటరమణారెడ్డి, భైరగాని కుమార్ స్వామి,కట్ల శంకరయ్య, గాజర్ల చింటూ గౌడ్, మంగరాజు తదితరులు పాల్గొన్నారు.





# గోవిందరావుపేట ఎస్బిఐ బ్యాంక్ లో ఏం జరుగుతుంది...!

**గోల్డ్ లోన్ కోసం వారం తరబడి తిరుగుతున్న కష్టమర్లు**

**వ్యవసాయ రుణాలు మంజూరులో,**

**రెన్యువల్ చేయడంలో సిబ్బంది నిర్లక్ష్యం**

**సకాలంలో రుణాలు అందక**

**అవస్థలు పడుతున్న అన్నదాతలు**

**కష్టమర్లను బ్యాంకు సిబ్బంది పట్టించుకోవడంలేదని**

**వినియోగదారుల ఆవేదన**

**ఎస్బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ పాలసీ  చేసిన వారికే సర్వీస్...?**




ములుగు, సూర్య ప్రతినిధి ఆగస్టు 6 (మేజర్ న్యూస్) : రైతులకు రుణాలు ఇచ్చి ఆదుకునేందుకు ములుగు జిల్లా గోవిందరావుపేట మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన ఎస్బిఐ వ్యవసాయ వాణిజ్య శాఖ లో పనిచేస్తున్న సిబ్బంది పనితీరు వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రస్తుత వ్యవసాయ పెట్టుబడి పెట్టే సమయంలో సకాలంలో డబ్బులు దొరకక బ్యాంకుల చుట్టూ గోల్ లోన్ కోసం తిరుగుతున్న రైతులకు చివరికి నిరాశ ఎదురవుతుంది. ప్రభుత్వ రంగ సంస్థ అయిన ఎస్బిఐ బ్యాంకును వేలాది మంది రైతులు, వినియోగదారులు నిత్యం ఎన్నో రకాల సేవలకు వినియోగించుకుంటారు. గత వారం రోజులుగా గోల్ లోన్ కోసం తిరుగుతున్నప్పటికీ తమకు బ్యాంక్ సిబ్బంది నుండి ఎలాంటి సమాచారం అందడం లేదని ఫిర్యాదు చేసిన పట్టించుకునే నాధుడే లేదని మండల కేంద్రానికి చెందిన ఎనగందుల రవి అనే వినియోగదారుడు ఆరోపించాడు. బ్యాంకులో సకాలంలో వ్యవసాయ రుణాలు ఇవ్వడం లేదని ఇచ్చిన రుణాలను సైతం రెన్యువల్ చేయడంలో సిబ్బంది తీవ్రంగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. దీనికి తోడు ఎస్బిఐ లైఫ్ పాలసీ చేస్తేనే నూతన క్రాఫ్ లోన్ ఇస్తామని కొంతమంది సిబ్బంది రైతులను ఇబ్బందులకు గురి చేయడంతో తప్పని పరిస్థితిలో ఎస్బిఐ లైఫ్ పాలసీ తీసుకోవాల్సి వచ్చిందని మరి కొంతమంది రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇలా ఒక సంవత్సరం కట్టిన డబ్బులు కొన్ని కోట్ల రూపాయలలో ఉంటాయనేది అక్షరసత్యం. ఇవన్నీ నిజంగా రైతులకు చెందాల్సిన డబ్బులు. కేవలం లోన్ల పేరుతో స్థానిక బ్యాంకు సిబ్బంది వారి టార్గెట్ల కోసం రైతులను బలవంతంగా ఇబ్బందులకు గురిచేస్తూ పాలసీలు చేస్తున్నారని ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. కస్టమర్ల అడిగిన దానికి సమాధానం ఇచ్చే స్థితిలో బ్యాంకు ఇక్కడ సిబ్బంది లేరని, కస్టమర్లను హీనంగా చూస్తున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గతంలో కొంతమంది సిబ్బంది వినియోగదారులపై, రైతులతో దురుసుగా ప్రవర్తించడంతో బ్యాంకు ముందు రైతులు, వినియోగదారులు పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. దీంతో స్పందించిన ఉన్నతాధికారులు హుటాహుటిన బ్యాంకుకు చేరుకొని సిబ్బందికి పలు సూచనలు చేసి హెచ్చరికలు జారీ చేశారు. అయినా బ్యాంకు సిబ్బందిలో ఎటువంటి మార్పు కనిపించడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైనా బ్యాంకు సేవలు విస్తృతపరిచేందుకు ఓవైపు ఎస్బిఐ వినూత్న ఆలోచనలతో ముందుకు వెళుతున్న స్థానిక సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా బ్యాంకు లక్ష్యాలు పూర్తిస్థాయిలో అందుకోలేకపోతున్నాయి.

**సర్కిల్ మారడం వల్లే గోల్డ్ లోన్ ఆలస్యం...**

**కష్టమర్లు ఒప్పుకుంటేనే పాలసీలు అమ్మాలి**

**ఎస్బిఐ బ్యాంక్ మేనేజర్ వేణు వివరణ**

గోవిందరావుపేట ఎస్బిఐ బ్యాంకులో గోల్ లోన్ ఆలస్యంపై సూర్య ప్రతినిధి వివరణ కోరగా ఎస్బిఐ బ్యాంక్ మేనేజర్ సూర్యప్రతినిధికి వివరణ ఇచ్చారు. తమిళనాడు నుండి తెలంగాణకు బదిలీపై రావడం సర్కిల్ మారడం వల్ల గోల్ లోన్ కు తనకు అనుమతి రాలేదని ఇప్పటికే ఉన్నతాధికారులకు సమాచారం పంపామని మరో రెండు రోజులలో సమస్య పరిష్కారం అవుతుందని వినియోగదారులు గమనించి సహకరించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. కాగా తమ బ్యాంకులో బలవంతంగా ఎస్బిఐ లైఫ్ పాలసీలు అమ్మే విషయం ఇప్పటివరకు తన దృష్టికి రాలేదని కస్టమర్లకు ఆసక్తి ఉంటేనే తమ సిబ్బంది పాలసీలు ఇవ్వడం జరుగుతుందని అటువంటి ఇబ్బందులు ఎదుర్కొన్నప్పుడు నేరుగా తనని సంప్రదించి సమస్యను వివరించవచ్చని ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్ తెలిపారు.



## బోనమెత్తిన ఝాన్సీ రెడ్డి

**టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి**

తొర్రూరు ఆగస్టు 6 మేజర్ న్యూస్ (సూర్య): పట్టణంలో భక్తిశ్రద్ధల మధ్య బోనాల పండుగ బుధవారం ఘనంగా జరిగింది. గ్రామ దేవతకు బోనాల సమర్పణతో ప్రారంభమైన ఈ ఉత్సవం డప్పుల మోతలతో మార్మోగిపోయింది .ఈ వేడుకలో టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ హనుమండ్ల ఝాన్సి రాజేందర్ రెడ్డి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఝాన్సి రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ బోనాల పండుగ తెలంగాణ ఆరాధనా సంప్రదాయానికి ప్రతీక. ఇలాంటి ఉత్సవాల ద్వారా మన పూర్వీకుల సాంస్కృతిక వారసత్వాన్ని కొత్త తరాలకు పరిచయం చేయవచ్చు అని అన్నారు. మహిళల భక్తిశ్రద్ధకు, సమాజంలో వారి కీలకపాత్రకు బోనాలు ప్రతిరూపమని ఆమె పేర్కొన్నారు.జాతర సందర్భంగా గ్రామం అంతా ఉత్సాహవంతంగా కనిపించింది. డప్పు సప్పుల తో డీజే పాటలతో ఊరంతా పండుగ వాతావరణం నెలకొన్నది. ఈ సంవత్సరం ప్రజలు పాడిపంటలతో ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో చల్లగా చూడాలని ముత్యాలమ్మను వేడుకొన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, మండల అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా మణులు  యువజన నాయకులు, గ్రామ పెద్దలు, భక్తజనం పెద్దఎత్తున పాల్గొన్నారు.



## ఇందిరమహిళా శక్తి ఎందరో మహిళలకు స్వయం ప్రతిపత్తి

**రుణాలు అందించి, చేయూత ఇచ్చి**

**ఆర్థిక భరోసా కల్పిస్తున్న వనిత టీ స్టాల్**

**జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ షేక్**



జనగామ జిల్లా సూర్య ప్రతినిధి, ఆగస్టు 06, మేజర్ న్యూస్ సూర్య: కోటి మంది మహిళామణులను కోటీశ్వరులగా తీర్చిదిద్దాలనే మహోన్నత లక్ష్యంతో ఇందిరా మహిళాశక్తి పథకానికి  ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. కలెక్టరెట్  ముందు కళ్యాణి  స్వయం సహాయక సంఘానికి చెందిన మంజుల  అనే మహిళ 2 లక్షల  ఋణం తో ఏర్పాటు చేసిన వనిత టీ స్టాల్ ను బుధవారం కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ప్రారంభించారు కలెక్టర్ స్వయం గా స్టవ్ వెలిగించి పాలు పెట్టి వ్యాపారం బాగా జరగాలని  ఈ సందర్బంగా కోరారు. అనంతరం డి ఆర్ డి ఏ పీడీ, మున్సిపల్ కమిషనర్, బ్యాంక్ అధికారులతో కలిసి కలెక్టర్ టీ తాగి రుచికరంగా ఉందని చాలా బాగుందని ఎస్హెచ్జి  మెంబర్  మంజుల ను కలెక్టర్ అభినందించారు ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరా మహిళాశక్తి పథకంతో మహిళలు ఆర్థికంగా ప్రగతి సాధిస్తున్నారన్నారు ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా ఎందరో మహిళలకు ఆర్థిక భరోసా కలుగుతుందని,మహిళలను విజయవంతమైన వ్యవస్థాపకులుగా మార్చడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఏ ఒక్క మహిళ ఎవరిపైన ఆధారపడకుండా మహిళామణుల స్వయం ఉపాధికి ప్రభుత్వం అండగా నిలబడుతుందన్నారు. ఇప్పటి వరకు ఏర్పాటుచేసిన వనిత టీ స్టాల్ ద్వారా దాదాపు రోజు మూడు వేల రూపాయల ఆదాయాన్ని మహిళలు పొందుతున్నారన్నారు. వవిత టీ స్టాల్ లో కేవలం టి అమ్మకం ఒక్కటే  కాదని డిమాండ్ కు తగ్గట్టుగా చేతి ఉత్పత్తుల అమ్మకం, భోజనం, ప్రజలకు అవసరమైన వస్తువుల అమ్మకాలు కూడా ఉంటాయన్నారు . కార్యక్రమం లో  డీపీఎం, స్వయం సహాయక సభ్యులు పాల్గొన్నారు



# బచ్చన్నపేట లో కలెక్టర్ ఆకస్మిక పర్యటన



ఫర్టిలైజర్ షాప్, సిహెచ్సి, కే జి వి బి సందర్శన

సరిపడా యూరియా స్టాక్ ఉండాలి

ప్రభుత్వ ఆసుపత్రి లోనే మెరుగైన వైద్యం

నైట్ టైం ఇద్దరు డాక్టర్లు ఉండాలి... రిజిస్టర్ లు అప్ డేట్ గా ఉండాలి

మెనూ ప్రకారం భోజనం పెట్టాలి... విద్యార్థులు బాగా కష్టపడాలి

జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్





బచ్చన్న పేట్, ఆగస్టు 05, మేజర్ న్యూస్ సూర్య: ప్రభుత్వ ఆసుపత్రి లోనే మెరుగైన వైద్య సేవలు అందుతాయని అలాగే ప్రభుత్వ పాఠశాల లోనే ఉన్నతమైన విద్య ఉంటుందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. బుధవారం బచ్చన్న పేట మండలంలో కలెక్టర్ ఆకస్మిక పర్యటనలు చేశారు ముందుగా మన గ్రోమోర్ ఫర్టిలైజర్ షాపును తనిఖీ చేసి ఇప్పటివరకు జరిగిన యూరియా అమ్మకాలను, అలాగే ఒక రైతుకు ఎన్ని యూరియా బస్తాలను అమ్ముతున్నారో పరిశీలించి యూరియా తీసుకెళ్లిన ఒక రైతుకు వ్యవసాయ అధికారి ద్వారా ఫోన్ చేయించారు. యూరియా కొనుగోలు మీద అభిప్రాయం తెలుసుకున్నారు.ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కు కలెక్టర్ వెళ్ళి యూరియా నిలవలను పరిశీలించి ఎప్పటికప్పుడు యూరియాను తెప్పించు కోవాలన్నారు. అనంతరం సిహెచ్సి ని సందర్శించి ముందుగా వైద్య సిబ్బంది రిజిస్టర్ ను తీసుకోని అందులో ఉన్న వారి పేర్లను ఒక్కొక్కరిని పిలుస్తూ డ్యూటీ కి వచ్చారా లేదా అని చెక్ చేశారు.రాత్రి పూట కనీసం ఇద్దరూ డాక్టర్ లు డ్యూటీ చేయాలన్నారు. ఓపీ, ల్యాబ్ టెస్ట్ తదితర రిజిస్టర్ లను చూసి పీహెచ్సి, సిఎచ్ సి రెండు ఒకే దగ్గర ఉన్నాయని, ఓపీ సంఖ్య కూడా అందుకు తగ్గట్టు ఉండాలన్నారు. వైద్యం కోసం ప్రభుత్వ ఆసుపత్రి కి వచ్చేలా క్షేత్ర స్థాయిలో పర్యవేక్షణ చేయాలన్నారు . ఓపీ కి వచ్చే ప్రతీ వారికీ మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్య టెస్ట్ లు చేయాలన్నారు. అనంతరం ఇన్ పెషేంట్ వార్డ్ కి వెళ్లి ఏ ఏ సమస్య తో అడ్మిట్ అయ్యారని నేరుగా పెషేంట్ లనే కలెక్టర్ అడిగి తెలుసు కున్నారు .ఏమైంది మీకు, ఎన్ని రోజులు అవుతుంది అడ్మిట్ అయ్యి,ఇక్కడ ఎలా ఉంది వైద్యం, డాక్టర్ లు అందుబాటులో ఉంటున్నారా, భోజనం బాగుంటుందా అని కలెక్టర్ ఆరా తీశారు. చాలా మంది పెషేంట్ లు వైద్యం చాలా బాగుంది అని, అడ్మిట్ అయిన నాటి నుండి ఇప్పటికి చాలా మెరుగ్గా ఉందని,కోలుకుంటున్నామని తెలిపారు. భోజనం కూడా బాగుంటుందని కలెక్టర్ కి వివరించారు . ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పరిశీలించి ఇప్పటి వరకు ఎంత ఖర్చు అయ్యింది,ఇసుక, మొరం ఎంత పట్టింది ఎంత తీసుకుంటున్నారు రవాణా కు అని లబ్ధిదారున్ని కలెక్టర్ అడిగి తెలుసు కున్నారు.చివర గా కేజీవిబి ని సందర్శించి పదవ తరగతి, ఇంటర్ విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడారు. బాగా చదువుతున్నారా, ఏ సబ్జెక్ట్ లో మార్కులు ఎలా వస్తున్నాయి అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. మాథ్స్ టీచర్ ను పిలిచి ఇటీవల జరిగిన ఎఫ్ ఏ 1 పరీక్ష లో ఎంత మందికి మంచి మార్కులు వచ్చాయి, ఎంత మంది కి తక్కువ మార్కులు వచ్చాయాని అడిగారు .గత సంవత్సరం తక్కువ మార్కులు స్కోర్ చేసారని, ఈసారి అత్యధిక మార్కులు వచ్చేలా టీచర్ లు, విద్యార్థులు కష్ట పడాలన్నారు. ప్రవేట్ కి దీటుగా ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు డిజిటల్ బోధన, ప్యానల్ లాంటి మెరుగైన సౌకర్యాలను ప్రభుత్వం కల్పించిందని, ఇందుకు తగ్గట్టు గా విద్యార్థులు వాటిని సద్వినియోగం చేసుకొని చదువుల్లో రాణించాలన్నారు. అనంతరం వంట గది ని, స్టోర్ రూమ్ కి వెళ్లి వంటకు ఉపయోగించే సరుకులు నాణ్యత తో కూడి ఉన్నాయా లేదా అని కలెక్టర్ పరిశీలించారు. కార్యక్రమం లో జిల్లా వ్యవసాయ అధికారి, మండల తహసీల్దార్, వైద్య, విద్య అధికారులు పాల్గొన్నారు



## ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి పూలమాలలు వేసిన మండలి డిప్యూటీ ఛైర్మన్ బండా ప్రకాష్ , జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

హనుమకొండ టౌన్ , ఆగస్టు 06, మేజర్ న్యూస్ సూర్య: తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ జయంతి ఉత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం హనుమకొండ బాలసముద్రంలోని ప్రొఫెసర్ జయశంకర్ ఏకశిలా పార్కులోని ఆచార్య జయశంకర్ విగ్రహానికి రాష్ట్ర శాసనమండలి డిప్యూటీ ఛైర్మన్ బండా ప్రకాష్, హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ లు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మండలి డిప్యూటీ ఛైర్మన్ బండా ప్రకాష్ మాట్లాడుతూ తెలంగాణ స్వరాష్ట్ర సాధన కోసం అహర్నిశలు కృషి చేసిన గొప్ప వ్యక్తి ప్రొఫెసర్ జయశంకర్ సార్ అని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమంలో, ప్రొఫెసర్ గా ఆయన చేసిన సేవలు గుర్తు చేశారు. కార్యక్రమంలో హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, హనుమకొండ తహశీల్దార్ రవీందర్ రెడ్డి, ప్రొఫెసర్ జయశంకర్ కుటుంబ సభ్యులు, వివిధ సంఘాల నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.



# విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలి

నాణ్యత విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలి

వంట సామాగ్రిలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

విద్యార్థులకు ఇబ్బంది కలిగితే కఠిన చర్యలు తప్పవు

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ఎంఆర్సి సమీకృత కార్యాలయాల భవన నిర్మాణ పనుల పరిశీలన

అటవీ శాఖ వాచ్ టవర్ ప్రాంతంలో మొక్కలు నాటిన కలెక్టర్

విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం



మహదేవపూర్ (పలిమెల)ఆగస్టు 05, మేజర్ న్యూస్ సూర్య: విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందించాలని వంట సామాగ్రిలో నాణ్యత ప్రమాణాలు పాటించాలనివిద్యార్థులకు ఇబ్బంది కలిగితే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ హెచ్చరించారు. మారుమూల అటవీ ప్రాంతమైన పలిమల మండలంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ బుధవారం విస్త తంగా పర్యటించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మొదటగా పంకెన గ్రామంలోని కెజిబివి పాఠశాలను సందర్శించి 6వ తరగతి విద్యార్థులతో పాఠాలు చదివించి సంతప్తి వ్యక్తం చేశారు. అనంతరం పాఠశాలలోని స్టోర్ రూమ్, వంట గది, సైన్స్ ల్యాబ్ ను పరిశీలించారు. విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసి, భోజనంలో నాణ్యత తప్పనిసరిగా పాటించాలని సూచించారు. నాణ్యత లోపించకుండా చూసుకోవాలని, ఏవైనా జాప్యం లేదా నిర్లక్ష్యమైతే కఠిన చర్యలతో పాటు అవసరమైతే సస్పెన్షన్ చేసేందుకు వెనుకాడబోమని స్పష్టం చేశారు. విద్యార్థుల్లో ఆత్మ స్థైర్యాన్ని నింపాలని వారిలో ఉన్న ఆసక్తిని గమనించి ప్రోత్సహిస్తే అద్భుతమైన ఫలితాలు రాబట్టొచ్చని సూచించారు.అనంతరం పలిమల మండలం కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్నప్రాథమిక ఆరోగ్య కేంద్రం, సమీకత కార్యాలయాల భవన నిర్మాణ పనులు, ఏంఆర్ సి భవనాలను పరిశీలించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రోడ్డు, ప్రహరీ గోడ నిర్మాణానికి నిధులు విడుదల చేస్తామని తెలిపారు. ఇంటిగ్రేటెడ్ ఆఫీస్ క్యాంప్లెక్స్ నిర్మాణాన్ని వేగవంతం చేయాలని ఆదేశించారు.అనంతరం నర్సరీని పరిశీలించిన కలెక్టర్, నర్సరీలో వెదురు మొక్కల పెంపకం తీరును పరిశీలించారు. ఈ ప్రాంతం వెదురు మొక్కల పెంపకానికి అనుకూలం కావడంతో వెదురు మొక్కలు పెంపకానికి చర్యలు తీసుకోవాలని అటవీశాఖ అధికారులకు సూచించారు.అక్కడి నుంచి మొదెడు రేంజ్ పరిధిలోని దట్టమైన అడవిలో పర్యటించి అటవీ శాఖ వాచ్టవర్, అడవుల సంరక్షణ, పెంపకానికి తీసుకుంటున్న చర్యలను పరిశీలించారు.అటవీ శాఖ వాచ్ టవర్ ప్రాంతంలో మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణకు ఖాళీగా ఉన్న అటవీ భూముల్లో పెద్ద ఎత్తున మొక్కలు నాటాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ శాఖ అధికారి నవీన్ రెడ్డి, తహసీల్దార్ అనిల్, ఎంపిడిఓ ప్రకాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ రాష్ట్ర సిద్ధాంతకర్త
# ఆచార్య కొత్తపల్లి జయశంకర్



## జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్

ములుగు, సూర్యప్రతినిధి ఆగస్టు 6 (మేజర్ న్యూస్): తెలంగాణ రాష్ట్ర సిద్ధాంతకర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ అని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. బుదవారం కలెక్టరేట్ కార్యాలయంలో ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతిని పురస్కరించుకుని నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఆచార్య కొత్తపల్లి జయశంకర్ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించినారు. ఈ సందర్భంగా ఆచార్య జయశంకర్ జీవిత చరిత్ర సంబంధించిన ముఖ్యమైన ఘట్టాలను జిల్లా ఉన్నతాధికారులు స్మరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతిని రాష్ట్ర పండుగ లాగా నిర్వహిస్తున్నామని, ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో ఆయన చిత్రపట్టానికి పూల మాలలు వేసి నివాళులర్పిస్తున్నామని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఉద్యమ సమయంలో ఆచార్య జయశంకర్ పాత్ర మరువలేనిదని, 1969 తెలంగాణ ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్నారని, ఉద్యమానికి మార్గదర్శకంగా నిలిచి సలహాదారులుగా పని చేశారని, తెలంగాణ ఉద్యమానికి వెన్నెముకగా ఆచార్య జయశంకర్ నిలిచారని కలెక్టర్ పేర్కొన్నారు. ఆచార్య కొత్తపల్లి జయశంకర్ కు తెలుగు, ఉర్దూ, హిందీ, ఇంగ్లీష్ భాషల్లో మంచి ప్రావీణ్యం



ఉందని, స్వరాష్ట్రం సాధన కోసం తన జీవితాన్నే అంకితం చేసారని, రాష్ట్ర అభివృద్ధి కొరకు మంచి ప్రణాళికలు సైతం రూపొందించారని, ఆయన ఆశయాల సాధన కోసం మనమంతా సమిష్టిగా కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపిఓ దేవ్ రాజ్, డిపిఆర్ఓ రఫిక్, కలెక్టరేట్ ఏఓ రాజ్ కుమార్, సూపరింటెండెంట్ మంజుల, శివకుమార్ , మాధవి, కలెక్టరేట్ కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## స్వాతంత్ర్య దినోత్సవ ఏర్పాట్లను అధికారులు సమన్వయంతో సిద్ధం చేయాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

హనుమకొండ సూర్య ప్రతినిధి, ఆగస్టు 06, మేజర్ న్యూస్ సూర్య: ఆగస్టు 15వ తేదీన స్వాతంత్ర్య దినోత్సవ ఏర్పాట్లను వివిధ శాఖల అధికారులు సమన్వయంతో సిద్ధం చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అధికారులను ఆదేశించారు. బుధవారం హనుమ కొండ జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో స్వాతంత్ర్య దినోత్సవ ఏర్పా ట్లపై రెవెన్యూ, పోలీస్, మున్సిపల్, జిల్లా గ్రామీణ అభివృద్ధి, వైద్య ఆరోగ్య, విద్యుత్తు, అగ్నిమాపక, తదితర శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఆయా ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా చేయాల్సిన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి సంబంధిత శాఖల అధికారులకు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ హనుమకొండలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్స్ లో ఆగస్టు 15వ తేదీన నిర్వహించే స్వాతంత్ర్య దినోత్సవం రోజున వేదిక, బ్యారికేడింగ్, స్టాల్స్ ఏర్పాటు, విద్యుద్దీపాల అలంకరణ, తాగునీటి సౌకర్యం, గ్యాలరీ, సాంస్కృతిక కార్యక్రమాలు, తదితర ఏర్పాట్లన్నీ 14వ తేదీ నాటికి పూర్తి చేయాలన్నారు. వివిధ డిపార్ట్మెంట్ల వారిగా ఆయా శాఖలకు సంబంధించిన అంశాలతో రూపొందించిన స్టాల్స్ ను ఆకట్టుకునేలా ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో ఎక్కడ కూడా ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లను సిద్ధం చేయాలని తెలిపారు. సమావేశంలో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవానికి సంబంధించిన ఏర్పాట్లను గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ వివరించారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వై వి గణేష్, డిఆర్డిఓ మేన శ్రీను, సిపివో సత్యనారాయణ రెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# నెక్కొండ తహసీల్ కార్యాలయంలో కలెక్టర్ సత్య శారద ఆకస్మిక తనిఖీ

**రేపటి లోగా భూ భారతి దరఖాస్తు లు పరిష్కరించాలని ఆదేశం**

**కార్యాలయంలో పర్సనల్ రిజిస్టర్ ,**

**మూమెంట్ రిజిస్టర్ నిర్వహించాలి**

**బయోమెట్రిక్ అటెండెన్స్ తప్పనిసరి**

నెక్కొండ,ఆగస్టు 6: రెవెన్యూ కార్యాలయాల్లోనూ సిబ్బంది పనితీరు మెరుగుపరచాలని జవాబు దారితనాన్ని పెంపొందించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద కొన్ని కీలకమైన సూచనలు చేశారు. పరిపాలనాపరమైన



అంశాలతో పాటు కార్యాలయ సిబ్బంది పర్సనల్ రిజిస్టర్ మూమెంట్ రిజిస్టర్ నిర్వహించాలని బయోమెట్రిక్ ను విధిగా వేయాలని ఆదేశించారు. నెక్కొండ తహసిల్దార్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ



చేశారు.భూ భారతి రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి ఎలాంటి తప్పిదాలకు తావు లేకుండా త్వరితగతిన పరిష్కరించాలని అన్నారు. భూ భారతి రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ భూభారతి రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి,వాటిని పరిష్కరించుటకు తగు సూచనలు సలహాలు ఇచ్చారు. దరఖాస్తుదారులకు వెంటనే నోటీసులు జారీ



చేయాలన్నారు. భూభారతి, రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి చేపడుతున్న చర్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, సంబంధించిన అన్ని దరఖాస్తులను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించి పెండింగ్ లేకుండా డిస్పోజ్ చేయాలన్నారు.భూభారతి దరఖాస్తులు పరిశీలించుటకు గడువు ఆగస్టు 15 గా ప్రభుత్వం నిర్ణయించిన మేరకు భూభారతి సదస్సులలో స్వీకరించిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో విచారణ జరిపి పాత రికార్డులను కూడా క్షుణ్ణంగా పరిశీలించి రేపటిలోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ ఆకస్మిక తనిఖీలో నర్సంపేట ఆర్డీవో ఉమారాణి, నర్సంపేట డి ఎ వో ఫణి కుమార్, డిటిడిఓ సౌజన్య, నెక్కొండ తహసిల్దార్ రాజకుమార్ తదితరులు వారి వెంట ఉన్నారు.



## కనిమొళిని కలిసిన మంత్రి సీతక్క, నగర మేయర్ గుండు సుధారాణి

### ఇరు రాష్ట్రాల్లో అమలవుతున్న పథకాల అమలు పురోగతి పై చర్చ



వరంగల్ టౌన్, ఆగస్టు 06, మేజర్ న్యూస్ సూర్య: డిఏంకే కు చెందిన లోక్ సభ సభ్యురాలు కనిమొళిని రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క, గ్రేటర్ వరంగల్ మేయర్ గుండు సుధా రాణి ఢిల్లీలో మర్యాద పూర్వకం గా కలిశారు. తెలంగాణ, తమిళనాడు రాష్ట్రాల్లో అమలవుతున్న వివిధ సంక్షేమ పథకాల అమలు తదితర అంశాలను ఇరువురు నేతలు పంచుకున్నారు. ఈ సందర్భం గా కనిమొళి సీతక్క ను తమిళనాడు కు రావాలని ఆహ్వానించారు. ఆహ్వానం పట్ల సీతక్క ఏం పి కి కృతజ్ఞతలు తెలిపారు.

## ఈవీఎం గోదాంలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్




హనుమకొండ సూర్య ప్రతినిధి, ఆగస్టు 06, మేజర్ న్యూస్ సూర్య: వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డ్ లోని ఈవీఎం గోదాంలను హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ బుధవారం తనిఖీ చేశారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నెలవారి సాధారణ తనిఖీలలో భాగంగా జిల్లా కలెక్టర్ ఈవీఎం గోదాములను అధికారులతో కలిసి తనిఖీ చేశారు. ఈవీఎం గోదాంల వద్ద పోలీస్ భద్రత, సీసీ కెమెరాలు పర్యవేక్షణ, రికార్డుల నిర్వహణ అంశాల గురించి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈవీఎం గోదాంలకు వేసి ఉన్న సీల్ లను పరిశీలించారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ జగత్ సింగ్, సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.

# గాజులు,గ్లాసుల సప్పుడు లేకుండా తిరగ గలవా రాజన్నా



### జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు

రఘునాథపల్లి ఆగస్టు 06 మేజర్ న్యూస్ సూర్య:-మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్యను జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు ఘాటుగా విమర్శించారు. బుధవారం ఏ ఎస్ ఆర్ గార్డెన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మూడు రోజుల క్రితం కడియం శ్రీహరి మీద రాజయ్య చేసిన వ్యాఖ్యలను ఉద్దేశించి రాజయ్య మీద కీలక వ్యాఖ్యలు చేశారు. నియోజకవర్గంలో ఒక్క పూటైన గాజులు మరియు గ్లాసుల చప్పుడు లేకుండా తిరగగలవా అని ఎద్దేవా చేశారు.తెలంగాణ రాష్ట్రంలో స్టేషన్గన్పూర్ నియోజకవర్గం అభివృద్ధిలో ప్రధమ స్థానంలో ఉండేందుకు అహర్నిశలు కృషి చేస్తున్న మాజీ డిప్యూటీ సీఎం స్టేషన్గన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ని విమర్శించే నైతిక హక్కు రాజయ్యకు లేదని అన్నారు.కడియం శ్రీహరి ని విమర్శిస్తే ప్రజలు ఆగ్రహంతో ఉన్నారని తరిమి కొడతారని హెచ్చరించారు.గతంలో కాంగ్రెస్ పార్టీలోకి వస్తానని కాంగ్రెస్ నాయకుల ఇంటి చుట్టూ తిరిగినప్పుడు గాంధీభవన్ ముందు మహిళలు ధర్నాలు చేసిన విషయం మర్చిపోయావా అని అన్నారు.అవినీతి చక్రవర్తి రాజయ్య ఇప్పటికైనా నీ పద్ధతి మార్చుకో లేకపోతే ప్రజలు మిమ్మల్ని తరిమికొట్టే రోజులు దగ్గరలో ఉన్నాయని వారు అన్నారు. కడియం శ్రీహరి కాంగ్రెస్ పార్టీలోకి వచ్చాక స్టేషన్గన్పూర్ నియోజకవర్గానికి 1000 కోట్లతో అభివృద్ధి పనులు తెచ్చారని జరిగే అభివృద్ధిని చూసి ఓర్వలేక ప్రతిపక్షాలు విమర్శలు చేయడం మానుకోవాలని అన్నారు. అభివృద్ధికి సలహాలు ఇస్తే బాగుంటది తప్ప విమర్శలు చేస్తే తగిన రీతిలో బుద్ధి చెప్తామని అన్నారు. ఎమ్మెల్యేగా గెలిచిన మీరు ఎక్కడైనా అభివృద్ధి చేశారా అభివృద్ధిపై చర్చకు మేం సిద్ధం మేము చేసిన అభివృద్ధి ఏమిటో మీరు చేసిన అభివృద్ధి ఏంటో ప్రజలకు తెలుసని మేము ఎక్కడికి రమ్మంటే అక్కడికి రావడానికి సిద్ధమని అన్నారు. రాజయ్య తీరు బాగాలేదని ప్రజలు చర్చించుకుంటున్నారని. రాజయ్య కు ప్రజలలో మంచి పేరు లేదని, కడియం శ్రీహరి కడిగిన ముత్యం అని అన్నారు.ఈ కార్యక్రమంలో పిసిసి ఉపాధ్యక్షుడు లింగాల జగదీష్ చందర్ రెడ్డి,గాదె మహేందర్ రెడ్డి, మేకల నరేందర్, కొయ్యడ ప్రభాకర్, గొరిగి రవి,నామాల బుచ్చయ్య,కడారి రవి, ఎండి భాష్ మియా, ఈశ్వరయ్య, లక్ష్మారెడ్డి, తోటకూరి రమేష్, కొమురెల్లి, మూడు ధర్మ, సిద్దేశ్ తదితరులు పాల్గొన్నారు.



## బల్దియాలో ఆచార్య కొత్త పెల్లి జయశంకర్ జయంతి వేడుకలు

### జయశంకర్ చిత్రపటానికి పూలమాల సమర్పించిన కమిషనర్

వరంగల్ టౌన్, ఆగస్టు 06, మేజర్ న్యూస్ సూర్య: తెలంగాణ సిద్ధాంత కర్త ఆచార్య కొత్త పెల్లి జయశంకర్ 92 వ జయంతిని పురస్కరించుకొని బుధవారం బల్దియా ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్ లో నిర్వహించిన కార్యక్రమంలో కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ పాల్గొని జయశంకర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమం లో అదనపు కమిషనర్ జోనా, ఇన్చార్జి ఎస్ ఈ,సిటీ ప్లానర్ లు మహేందర్, రవీందర్ రాడేకర్ హెచ్ ఓ లు రమేష్ ,లక్ష్మారెడ్డి ఏ ఓ శివ లింగం, జే ఏ ఓ సరిత, సూపరిండెంట్ బాకం సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గద్దర్ ద్వితీయ వర్ధంతి వేడుకలు



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 6,మేజర్ న్యూస్ (సూర్య): గద్దర్ సేవలు చిరస్మరణీయమనిసాంస్కృతి సారధి కళాకారుల జిల్లా అధ్యక్షులు కంబాలపల్లి సత్యనారాయణ అన్నారు.బుధవారం కలెక్టరేట్ లోని జిల్లా పౌర సంబంధాల శాఖ కార్యాలయంలో గద్దర్ ద్వితీయ వర్ధంతి తెలంగాణ సాంస్కృతి సారధి కళాకారుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ప్రజా యుద్ధ నౌక గద్దర్ ద్వితీయ వర్ధంతిని పురస్కరించుకుని గద్దర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు కంబాలపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ గద్దర్ ఎందరికో ఆదర్శమని తన ఆశయాలను యువత ముందుకు తీసుకెళ్లాలని కొనియాడారు. ఈ సందర్భంగా ప్రజా యుద్ధ నౌక గద్దర్ స్మృతి లో ఆయన గొంతు వెంట నుండి వచ్చిన కొన్ని పాటలను కొమిరే వెంకన్న, బండ వెంకన్న మరియు రవీందర్ గౌడ్, ప్రవీణ్ కళాకారులు పాడారు.ఈ కార్యక్రమంలో జిల్లా బి.సి డెవలప్మెంట్ అధికారి ఎం.నరసింహస్వామి, జిల్లా సివిల్ సప్లై డి.ఎం కృష్ణవేణి, జిల్లా యువజన మరియు క్రీడల అధికారి జ్యోతి, జిల్లా పౌరసంబంధాల అధికారి కార్యాలయ టైపిస్ట్ రాము, సిబ్బంది, సారధి టీం లీడర్స్ కొమిరే వెంకన్న మరియు దర్శనం యుగేందర్. టీం సభ్యులు బండ వెంకన్న మెరుగు రవీందర్ గౌడ్ , దేశెట్టి ప్రవీణ్ కుమార్ డప్పు శ్రీనివాస్ అశ్విని కవిత రాజ్యలక్ష్మి రోజా కీర్తి సింధుజా తదితరులు పాల్గొన్నారు.

# గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో
# స్టాఫ్ ఫోటో జర్నలిస్టులకు ఫోటో పోటీలు




### గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వేముల నాగరాజు

హనుమకొండ టౌన్, ఆగస్టు 06, మేజర్ న్యూస్ సూర్య: ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో స్టాఫ్ ఫోటో జర్నలిస్టులకు ఫోటో పోటీలు నిర్వహిస్తున్నట్లు గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు ప్రకటించారు. ఇప్పటివరకు వరంగల్ లో ఫోటో జర్నలిస్టుల కోసం ప్రత్యేకంగా ఎవరూ కాంపిటీషన్ పెట్టలేదని తమ కమిటీ చేస్తున్న ప్రయత్నాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈనెల 7 నుంచి 11వ తేదీ వరకు పోటీల్లో పాల్గొనే ఫోటో గ్రాఫర్లు ఫోటోలు పంపించాలని కోరారు.

బెస్ట్ న్యూస్ పిక్చర్, ఫీచర్ , కల్చర్ విభాగాలలో 8/12 సైజులలో ఫోటోలను పోటీల కోసం ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. ఒక్కొక్కరు 3 ఫోటోలను పంపించ వచ్చని, ఉత్తమ న్యూస్ పిక్చర్ కు ప్రథమ బహుమతి, ఉత్తమ ఫీచర్ ఫోటోకు ద్వితీయ బహుమతి, ఉత్తమ కల్చర్ ఫోటోకు తృతీయ బహుమతులను అందజేయడం జరుగుతుందని అన్నారు. విజేతలకు ప్రథమ బహుమతి కి 10,000, ద్వితీయ బహుమతి 5,000, తృతీయ బహుమతి 3,000 లతో పాటు షీల్డ్, సర్టిఫికెట్ అందజేయడం జరుగుతుందని అన్నారు. దీంతోపాటు కన్సోలేషన్ బహుమతి కింద 1000 రూపాయల నగదు తో పాటు గా షీల్ అందచేయడం జరుగుతుందని తెలిపారు. పోటీలలో పాల్గొనే ఫోటో జర్నలిస్టులకు ఫోటోలను నేరుగా లేదా రిజిస్టర్ పోస్ట్ ద్వారా పంపవచ్చని అన్నారు. ఇతర వివరాలకు గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ బాధ్యులు గోకారపు శ్యాం (9000283008),సంపేట సుధాకర్(9985410386), పెద్దపల్లి వరప్రసాద్(9912199869) వీరగోని హరీష్ (9985411670)లను సంప్రదించ వచ్చని, పోస్టు ద్వారా పంపే వారు గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్, హౌజ్ నెంబర్ :7-1-99/ఇ, ఫైర్ స్టేషన్ ఎదురుగా, బాలసముద్రం, హన్మకొండ, పిన్ కోడ్ :506001. అడ్రస్ కు పోస్ట్ చేయవచ్చని గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్ష ,కార్యదర్శులు వేముల నాగరాజు, బొల్లారపు సదయ్య లు తెలిపారు. కార్యక్రమంలో క్లబ్ కోశాధికారి బోల్ల అమర్, ఉపాధ్యక్షులు గోకారపు శ్యాం, బొడిగె శ్రీను, సహాయ కార్యదర్శులు సంపెట సుధాకర్, పెద్దపల్లి వరప్రసాద్,వలిశెట్టి సుధాకర్, బూర్ల నరేందర్, పొడిచెట్టి విష్ణువర్ధన్, ఈసీ మెంబర్లు వీరగోని హరీష్, ఎండీ నయీంపాషా తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా గద్దర్
# ద్వితీయ వర్ధంతి వేడుకలు

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 6,మేజర్ న్యూస్ (సూర్య): గద్దర్ సేవలు చిరస్మరణీయమనిసాంస్కృతి సారధి కళాకారుల జిల్లా అధ్యక్షులు కంబాలపల్లి సత్యనారాయణ అన్నారు.బుధవారం కలెక్టరేట్ లోని జిల్లా పౌర సంబంధాల శాఖ కార్యాలయంలో గద్దర్ ద్వితీయ వర్ధంతి తెలంగాణ సాంస్కృతి సారధి కళాకారుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ప్రజా యుద్ధ నౌక గద్దర్ ద్వితీయ వర్ధంతిని పురస్కరించుకుని గద్దర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు కంబాలపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ గద్దర్ ఎందరికో ఆదర్శమని తన ఆశయాలను యువత ముందుకు తీసుకెళ్లాలని కొనియాడారు. ఈ సందర్భంగా ప్రజా యుద్ధ నౌక గద్దర్ స్మృతి లో ఆయన గొంతు వెంట నుండి వచ్చిన కొన్ని పాటలను కొమిరే వెంకన్న, బండ వెంకన్న మరియు రవీందర్ గౌడ్, ప్రవీణ్ కళాకారులు పాడారు.ఈ కార్యక్రమంలో జిల్లా బి.సి డెవలప్మెంట్ అధికారి ఎం.నరసింహస్వామి, జిల్లా సివిల్ సప్లై డి.ఎం కృష్ణవేణి, జిల్లా యువజన మరియు క్రీడల అధికారి జ్యోతి, జిల్లా పౌరసంబంధాల అధికారి కార్యాలయ టైపిస్ట్ రాము, సిబ్బంది, సారధి టీం లీడర్స్ కొమిరే వెంకన్న మరియు దర్శనం యుగేందర్. టీం సభ్యులు బండ వెంకన్న మెరుగు రవీందర్ గౌడ్ , దేశెట్టి ప్రవీణ్ కుమార్ డప్పు శ్రీనివాస్ అశ్విని కవిత రాజ్యలక్ష్మి రోజా కీర్తి సింధుజా తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవాన్ని
# విజయవంతం చేయాలి



### జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్

జనగామ సూర్య జిల్లా ప్రతినిధి, ఆగస్టు 06, మేజర్ న్యూస్ సూర్య: జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు . ఈ నెల 11వ తేదీన నిర్వహించనున్న జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ తో కలిసి కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ వివిధ శాఖల అధికారులతో జిల్లా స్థాయి టాస్క్ ఫోర్స్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ1 నుండి 19 సంవత్సరాల వయసు గల వారందరికీ నులి పురుగులను నివారించే ఆల్బెండజోల్ మాత్రలను అందించాలన్నారు.జిల్లాలో 1,13,888 పిల్లలను టార్గెట్ గా గుర్తించామని, అంగన్ వాడి పాఠశాలలు, అన్ని విద్యా సంస్థ లు,కళాశాలలు,పాఠశాల పిల్లలకు మాత్రాలను అందించాలని తెలిపారు.ఈ మాత్రల ద్వారా పిల్లల్లో రక్తహీనత, చదువుల పట్ల ఏకాగ్రత పెంపొందుతుందన్నారు. సబ్ సెంటర్, పీహెచ్సి లలో మాత్రలు అందుబాటులో ఉన్నాయని, విద్యాశాఖ, ఏఎన్ఎం, అంగన్వాడీలు సమన్వయంగా పనిచేసే ఎ ఒక్కరిని విడిచిపెట్టకుండా మాత్రలను వేయాలన్నారు.భోజనం తర్వాతనే ఆల్బెండజోల్ మాత్రలు వేయించాలన్నారు. మాత్రలు వేసే ప్రదేశంలో తగినంత త్రాగునీరు అందుబాటులో ఉంచుకోవాలన్నారు.అర్బెండజోల్ మాత్రల ఉపయోగాలపై కళా జాతర బృందాలు, మహిళా సమాఖ్యల ద్వారా విస్తృత అవగాహన కల్పించి, పిల్లలందరూ మాత్రలు తీసుకునేలా ప్రోత్సహించాలన్నారు.ప్రతి పాఠశాల, కళాశాల నుండి ఒక ఉపాధ్యాయుడిని లేక లెక్చరర్ ని నోడల్ ఆఫీసర్ గా ఎన్నుకోని సంయుక్తంగా పాఠశాలలు, కళాశాలలు ఎన్డిడి కార్యక్రమములో పాల్గొనాలాన్నారు. ఎట్టి పరిస్థితులలో మాత్రలు ఇంటికి ఇవ్వరాదని, స్కూల్ గ్రూప్ నుండి తల్లి దండ్రులకు ఎస్ఎంఎస్ పంపించాలని పేర్కొన్నారు. పేరెంట్స్ కమిటీ మీటింగ్ నిర్వహించి తల్లి దండ్రులకు నట్టల నివారణ కార్యక్రమము గురించి ముందుగానే తెలియజేయాలన్నారు. ఎన్డిడి రోజు పిల్లలు అందరూ హాజరు అయ్యేటట్లు చూడలని, ప్రభుత్వ పాఠశాలలు, ప్రైవేటు పాఠశాలలు, మిషనరీ పాఠశాలల పిల్లలందరిని ఎన్ డి డి కార్యక్రమములో పాల్గొనేటట్లు మానటరింగ్ చేయాలన్నారు. ఎన్డి డి కార్యక్రమము తరువాత ఖచ్చితమైన రిపోర్ట్ వైద్య శాఖ కు పంపించాలని తెలిపారు. అంగన్ వాడి సెంటర్ లో చిన్న పిల్లలు ఉంటారు కనుక మాత్రలను (1/2 మాత్ర) నీటిలో గాని, పాలలో గాని కరిగించి మింగించాలని, కార్యక్రమము తరువాత ఖచ్చితమైన రిపోర్ట్ వైద్య సిబ్బందికి అందించాలన్నారు . గ్రామ స్థాయి లో ఆ గ్రామము చుట్టూ ప్రక్కల నివాస యోగ్య ప్రదేశాలలో గల ప్రజల అవగాహన కొరకు టామ్ టామ్ చేయించాలని పేర్కొన్నారు. ఎన్ డి డి కార్యక్రమము లో ప్రైవేటు పాఠశాల యాజమాన్యుల పాత్ర చాలా కీలకమైనదని, ప్రైవేటు యజమానులు తమకు సంబంధించిన పాఠశాలలోని పిల్లలకు ఎన్డిడి కార్యక్రమము రోజున తప్పకుండా మాత్రలు మింగించాలని పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ఆదేశాలు జారీ చేయలన్నారు . సమావేశం లో విద్యా, వైద్య, పంచాయతీ రాజ్, మున్సిపల్, అంగన్వాడీ తదితర శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.






# విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్యను నేర్పించాలి

## జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

ములుగు రూరల్, ఆగస్టు 05 ( మేజర్ న్యూస్ సూర్య) : విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్యను నేర్పించాలని ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ సూచించారు. బుదవారం ములుగు మున్సిపాలిటీ పరిధిలోని బండారుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ 9వ తరగతి గదులను సందర్శించి విద్యార్థులకు వివిధ సబ్జెక్టులలో ఉపాధ్యాయులు విద్యను బోధిస్తున్న తీరును గమనించారు. ఆయా సబ్జెక్టులలో వెనుకబడి ఉన్న విద్యార్థులను గుర్తించి, అలాంటి వారి పట్ల ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని హితవు పలికారు. స్పోర్ట్స్ రూం, వంటగదిని పరిశీలించి విద్యార్థులకు మెనూ ప్రకారం పౌష్టిక ఆహారం, ఉడకబెట్టిన కోడి గుడ్డును అందించాలని ఆదేశించారు. విద్యార్థులు ప్రతీరోజు పాఠశాలకు హాజరయ్యేలా చూడాలని అన్నారు. ప్రతి విద్యార్థి ఒక గోల్ పెట్టుకోవాలని దానిని సాధించేందుకు కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనాన్ని అందించాలని ఉపాధ్యాయులు, వంట ఏజెన్సీ నిర్వాహకులను ఆదేశించారు. భోజనం మంచిగా ఉంటుందా ?లేదా ? అని విద్యార్థులను ప్రశ్నించగా బాగా ఉంటుందని విద్యార్థులు కలెక్టర్ కు తెలిపారు. మధ్యాహ్న భోజన పథకంలో ఫుడ్ కమిటీ చాలా కీలక పాత్ర పోషించాలని, తప్పనిసరిగా కమిటీ సభ్యులు భోజనం తిని మంచిగా ఉందని నిర్ధారణ చేసిన తర్వాతే విద్యార్థులకు భోజనం వడ్డించాలని ఆయన సూచించారు. రోజూవారీ మధ్యాహ్న భోజనం రుచి చూసి రిజిస్టర్ లో తప్పనిసరిగా నమోదు చేయాలన్నారు.



# విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేలా తీర్చిదిద్దాలి

## హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

## ధర్మసాగర్ మండలం ముప్పారం పరిధిలోని కేజీబీవీని సందర్శించిన జిల్లా కలెక్టర్



హనుమకొండ సూర్య ప్రతినిధి, ఆగస్టు 06 మేజర్ న్యూస్ సూర్య: విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించే విధంగా తీర్చిదిద్దాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఉపాధ్యాయులకు సూచించారు. బుధవారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ముప్పారంలోని కస్తూరిబా గాంధీ బాలికాల విద్యాలయం ( కేజీబీవీ)ని జిల్లా కలెక్టర్ సందర్శించారు. కేజీబీవీ లోని తరగతి గదులు, స్టోర్ రూమ్, డార్మెట్రీ, వంటగదిని తనిఖీ చేశారు. తరగతి గదులను సందర్శించి విద్యార్థినులు,



ఉపాధ్యాయులతో కలెక్టర్ మాట్లాడారు. స్టోర్ రూమ్ లోని కూరగాయలు, నిత్యావసర వస్తువులను పరిశీలించారు. పాఠశాల ప్రాంగణం, పరిసరాలను కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ విద్యార్థినుల అభ్యసన సామర్థ్యాలను మరింత మెరుగుపరచాలని అన్నారు. విద్యార్థినులకు నాణ్యమైన భోజనం అందించాలని తెలిపారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని పేర్కొన్నారు. కలెక్టర్ వెంట జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి, తహసీల్దార్ సదానందం, పాఠశాల ప్రత్యేక అధికారి మాధవి, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.



# సకాలంలో ప్రతి నెల అర్హులందరికీ పెన్షన్ అందే విధంగా చూడాలి

## జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్

ములుగు, సూర్య ప్రతినిధి ఆగస్టు 6 (మేజర్ న్యూస్): ప్రతి నెల అర్హులందరికీ సకాలంలో పెన్షన్ అందే విధంగా సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సూచించారు. బుదవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న చేయూత పెన్షన్ అమలుపై ఎంపీడీవోలకు, మున్సిపల్ కమిషనర్, పంచాయతీ కార్యదర్శులకు, బిల్లు కలెక్టర్లు, పోస్టల్ డిపార్ట్మెంటకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్. ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ పెన్షన్ కు అర్హత ఉన్న వారందరినీ ప్రతి నెల పెన్షన్ ఇప్పించే విధంగా కృషి చేయాలని, అనర్హులను గుర్తించి పెన్షన్ నుండి తొలగించాలని అలాగే ముఖచిత్రం ద్వారా పెన్షన్ ఇవ్వడం రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముందుగా టీజీ సెర్ప్ పెన్షన్ డైరెక్టర్ గోపాల్ రావు , అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీ ఎం సంపత్ రావు చేయూత పెన్షన్ పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి డిపిఓ దేవ్ రాజ్, అదనపు డిఆర్డిఓ గొట్టే శ్రీనివాస్, ములుగు మున్సిపాల్ కమీషనర్ సంపత్, టీజీ ఆన్లైన్ ప్రతినిధి రాజు, జిల్లాలోని ఎంపీడీవోలు, సెర్ప్ డిపిఎంలు, ఏపిఎంలు, సిసీలు, పంచాయతీ కార్యదర్శులు హాజరైనారు.




# నులిపురుగుల నిర్మూలన కు ఆల్బెండజోల్ మాత్రలు తప్పనిసరిగా వేయించాలి

## హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

హనుమకొండ సూర్య ప్రతినిధి, ఆగస్టు 06, మేజర్ న్యూస్ సూర్య: నులిపురుగుల నిర్మూలన కోసం 1 నుండి 19 సంవత్సరం లోపు వారందరికీ ఈ నెల 11 న ఆల్బెండజోల్ మాత్రలు తప్పకుండా వేయించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. బుధవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లావ్యాప్తంగా ఈ నెల 11 వ తేదీన నిర్వహించనున్న జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవంపై డిస్ట్రిక్ట్ టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశం నిర్వహించారు. సమావేశం లో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ 1 నుండి 19 ఏళ్ల వయసున్న ప్రతి ఒక్కరికీ నులిపురుగుల నిర్మూలనకు ఆల్బెండజోల్ మాత్రలను వేయించాలని వైద్య ఆరోగ్యశాఖతో పాటు సంబంధిత ప్రభుత్వ విభాగాలు , ప్రైవేట్ పాఠశాలలు ,కళాశాలల యజమాన్యాలను ఆదేశించారు. పిల్లలలో నులిపురుగులు ఉండటం వలన వారిలో పోషకాహార లోపం ,రక్తహీనత, ఆకలి మందగించడం తదితర ఆరోగ్య సమస్యలు ఏర్పడతాయని, వీటివల్ల చదువుపై ఏకాగ్రత కోల్పోతారని అన్నారు. సంవత్సరాలుగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తుండడం వల్ల పిల్లలలో ఈ సమస్యల నుండి చాలా వరకు మెరుగుదల కనిపించిందన్నారు. అన్ని పాఠశాలలు, హాస్టల్స్, అంగన్వాడీ కేంద్రాలలో ఈ మాత్రలు అందజేస్తారని తెలిపారు.బడి బయట పిల్లలకు కూడా ఈ కేంద్రాలలోనే మాత్రలు తప్పకుండా ఇప్పించాలన్నారు. ప్రతి అంగన్వాడీ కేంద్రం ,పాఠశాల, కళాశాల కు ఒక అంగన్వాడీ కార్యకర్త ,ఆశా




కార్యకర్త,ఏఎన్ఎం లను అనుసంధానం చేయాలని , రెసిడెన్షియల్ పాఠశాలలు కళాశాలలో ఉన్న ఏఎన్ఎంలు లేదా నర్సింగ్ ఆఫీసర్లు సంబంధిత ఇన్స్టిట్యూషన్ లో అందరికీ అందించాలన్నారు. జిల్లాలో ఒకటి నుండి 19 సంవత్సరంలోపు 2 లక్షల35 వేల మంది పిల్లలు ఉన్నారని తెలిపారు. రెసిడెన్షియల్ విద్యాసంస్థల రీజనల్ కోఆర్డినేటర్లను కార్యక్రమంలో భాగస్వాములుగా చేయాలన్నారు. సమావేశం లో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ మాత్రల వలన ఎలాంటి ఆరోగ్య సమస్యలు రావని, ఎలాంటి అపోహలు ఉండకూడదన్నారు. మండల స్థాయి సమావేశం లో సంబంధిత విభాగాలు, రెసిడెన్షియల్ విద్యాసంస్థల ఇన్చార్జిలను భాగస్వాములను చేయాలన్నారు. సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో భాగంగా పిల్లలకు చేతుల శుభ్రత, మంచి ఆహార అలవాట్లు తదితర అంశాలపై అవగాహన కలిగించాలన్నారు. ఒక సంవత్సరం నుండి రెండు సంవత్సరాల వారికి సగం మాత్ర పొడిచేసి ఇవ్వాలని, రెండు సంవత్సరములు ఆ పై 19 సంవత్సరముల వారందరికీ పూర్తి మాత్ర నమిలి మింగించాలన్నారు. భోజనానంతరం వీరందరికీ మాత్రలు ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రోగ్రాం అధికారులు, ఆర్బీఎస్కే బృందాలు ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తాయన్నారు. ఏదైనా కారణంతో 11 వ తేదీన మాత్రలు వేసుకోలేని వారికోసం 18వ తేదీన మాపప్ రౌండ్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ మహేందర్ డీవార్మింగ్ కు సంబంధించిన అన్ని అంశాలను, యాక్షన్ ప్లాన్ ,మందులు , ఇతర అంశాలను అలాగే వివిధ డిపార్ట్మెంట్ల బాధ్యతలను వివరించారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి వై.వి, గణేష్ ,డిఆర్డిఓ మేన శ్రీను, జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి ,జిల్లా సంక్షేమ అధికారి జయంతి, సోషల్ వెల్ఫేర్ డీడీ నిర్మల, ట్రైబల్ వెల్ఫేర్ అధికారి ప్రేమకళా, జిల్లా పంచాయత్ అధికారి లక్ష్మి రమాకాంత్, మైనారిటీ వెల్ఫేర్ అధికారి గౌస్ హైదర్, పీడియాట్రిక్ అసోసియేషన్ నుండి డాక్టర్ నవీన్, డెమో అశోక్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# గానుగుపాహాడ్ చీటకోడూరు బ్రిడ్జి వంతెన నిర్మాణానికి మద్దతుగా రిలే నిరాహార దీక్షలు




**జనగామ జిల్లా. సూర్య ప్రతినిధి ఆగస్టు 06):-**
జనగామ పట్టణంలో చీటకోడూర్ వాగుపై వంతెన నిర్మాణం పూర్తిచేయాలనే డిమాండ్‌తో జరుగుతున్న రిలే నిరాహార దీక్షలో, యాసారపు కరుణాకర్ మద్దతుగా పవన్ కళ్యాణ్ హెల్పింగ్ పీపుల్స్ సంఘం తమ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ హెల్పింగ్ పీపుల్స్ అధ్యక్షుడు జోగు భాస్కర్ మాట్లాడుతూ "జనగామ మండలంలోని ఆరు గ్రామాలు, రఘునాథ్ పెల్లి మండలంలోని నాలుగు గ్రామాల ప్రజలు చీటకోడూర్ వాగు మీదుగా జనగామ పట్టణానికి రాకపోకలు సాగిస్తుంటారు. గత సంవత్సరంలో భారీ వర్షాల కారణంగా వరద ఉప్పెన వల్ల ఉన్న వంతెన పూర్తిగా ధ్వంసమైంది. అప్పటి నుండి మూడు, నాలుగు సంవత్సరాలు గడుస్తున్నా కూడా ఇప్పటికీ వంతెన నిర్మాణం ప్రారంభించలేదు" అని ఆవేదన వ్యక్తం చేశారు.ఇటువంటి పరిస్థితుల్లో ప్రజల రాకపోకలు, విద్యార్థుల ప్రయాణాలు, అత్యవసర పరిస్థితులు తీవ్రంగా ప్రభావితమవుతున్నాయని పేర్కొన్నారు. స్థానిక ఎంపీ చామల కిరణ్ కుమార్ తక్షణం స్పందించి వంతెన నిర్మాణాన్ని ప్రారంభించాలని కోరుతూ తమ నిరసన కొనసాగుతున్నదని తెలిపారు.ఈ కార్యక్రమం లో సంపత్,కుమార్,యాకన్న, గౌస్, శివరామ్ తదితరులు పాల్గొన్నారు,

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు...

**కేసముద్రం, ఆగస్టు 6:**




కేసముద్రం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం దివంగత ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.డి.రాజు ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో అధ్యాపకులు లెంకల సంతోష్ రెడ్డి, మైసయ్య, రాజు, యాదగిరి, ప్రవీణ్, మున్ని, డా. రమేష్, రమాదేవి,మంజుల,రవి తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులు సైతం ఉత్సాహంగా హాజరై ప్రొఫెసర్ జయశంకర్ జీవిత విశేషాలను, తెలంగాణ ఉద్యమంలో ఆయన పోషించిన కీలక పాత్రను గౌరవ పూర్వకంగా స్మరించుకున్నారు. కాగా తొలుత కళాశాల ప్రాంగణంలో జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం అధ్యాపకులు ఆయన సేవలను కొనియాడారు.




# మూతపడ్డ వైన్స్

**ఇనుగుర్తి, ఆగస్టు 06, మేజర్ న్యూస్ (సూర్య):**
వైన్ షాప్ మూసివేసే సమయం కాకముందే రాత్రి 7 గంటల లోపే వైన్ షాప్ ని మూసేసి మందుబాబులు దిగులు చెందేలా చేసిన ఘటన బుధవారం రాత్రి ఇనుగుర్తి మండల కేంద్రంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే మండల కేంద్రంలోని లక్ష్మీ వైన్స్ ను సమయం కాకముందే రాత్రి 7 గంటల లోపే మూసివేయడంతో మందుబాబులు వైన్ షాప్ ముందు పెద్ద ఎత్తున ఆందోళన చేశారు. లక్ష్మీ వైన్స్ నిర్వాహకుల తీరు రోజురోజుకు తారస్థాయికి చేరుకుంటుందని సమయపాలన పాటించని వైన్ షాప్ యాజమాన్యంపై ఎక్సైజ్ అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని మందుబాబులు కోరుకుంటున్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి

# గెలుపు కోసం కృషి చేయాలి



**భీమదేవరపల్లి, ఆగస్టు 06 (మేజర్ న్యూస్ సూర్య):**
రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి గెలుపు కోసం ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీరామోజు శ్రీనివాస్ అన్నారు. బుధవారం మండలంలోని కొత్తకొండ గ్రామంలో స్థానిక సంస్థల ఎన్నికల కార్యశాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఆలయంలో గ్రామీణ వికాసం.. బిజెపితోనే సాధ్యం కరపత్రాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలను ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి జెండా ఎగరవేయడం ఖాయం అని ధీమా వ్యక్తం చేశారు. గ్రామాల్లో స్థానిక పాలన లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, గ్రామ పాలన స్తంభించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు దొంగల కొమురయ్య, మెట్టు అశోక్ రావు, ముంజాల నారాయణ, దొంగల వేణు, కంకల సదానందం, సిద్దమల్ల రమేష్, కుమారస్వామి, మహేష్, జుర్రు అఖిల్, కోల శ్రీనివాస్, ముప్పు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**కేసముద్రం, ఆగస్టు 6:**
సైబర్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మహబూబా బాద్ రూరల్ సీఐ సర్వయ్య అన్నారు. బుధవారం కల్వల మోడల్ స్కూల్లో సైబర్ మోసాలపై నిర్వహించిన అవగాహన సదస్సుకు సీఐ సర్వయ్య ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ..రోజురోజుకు సైబర్ మోసాలు బాగా జరుగుతున్నాయని,ఎవరికి ఓటిపి చెప్పవద్దని, చిన్న చిన్న లోన్స్ యాప్ ద్వారా తీసుకోకూడదని, ముఖ్యంగా అమ్మాయిలు ఇంస్టాగ్రామ్ లో వాట్సాప్ లో డీపీగా తమ ఫోటోలు పెట్టకూడదని సూచించారు. విద్యార్థులందరూ క్రమశిక్షణతో ఉండి నైతిక విలువలు పెంపొందించుకోవాలని, గురువులకు, తల్లిదండ్రులకు చక్కని పేరు తేవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కేసముద్రం ఎస్ఐ మురళీధర్ రాజ్, ఎస్ఐ నరేష్, ప్రిన్సిపాల్ నవీన్, ఉపాధ్యాయులు వీరబాబు, యాకయ్య, కృష్ణ, పార్థసారథి, రమేష్, చంద్రమోహన్,చంద్రశేఖర్, సోమయ్య,సురేందర్, నరసయ్య, దుర్గాప్రసాద్, ఫిజికల్ డైరెక్టర్ లలిత తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా యుద్ధనౌక గద్దర్ కు ఘన నివాళులు

**భీమదేవరపల్లి, ఆగస్టు 06 (మేజర్ న్యూస్ సూర్య):**
ప్రజా యుద్ధనౌక గద్దర్ వర్ధంతిని పురస్కరించుకొని బుధవారం మండలంలోని ముల్కనూర్ అమరవీరుల స్తూపం వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలవేసి రాజకీయ, ప్రజా సంఘాల నాయకులు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..పేద కుటుంబంలో పుట్టి ఇంజినీరింగ్ విద్యను అభ్యసించిన గద్దర్, ఉన్నత కొలువుల వైపు దృష్టిసారించకుండా ప్రతి ఒకరికీ కూడు, గూడు, నీడ లభించాలనే లక్ష్యంతో జీవితాంతం తన పాటలతో ప్రజలను చైతన్య పరిచారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చెప్యాల ప్రకాష్, డ్యాగల సారయ్య, కొలుగూరి రాజు, రేణిగుంట్ల బిక్షపతి, మాట్ల వెంకటస్వామి, మాడుగుల అశోక్, ఎదులాపురం తిరుపతి, ఆదరి రవీందర్, గజ్జల సురేష్, బొల్లంపల్లి కాంతారావు, పోగుల శ్రీకాంత్, తూముల సదానందం, డబ్బా శంకర్, నారగోని నరేందర్ తదితరులు పాల్గొన్నారు.



## కేంద్ర మంత్రినిమర్యాదపూర్వకంగా కలిసిన

# ఎంపీ,ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీ....



**స్టేషన్ ఘనపూర్,ఆగస్టు06,మేజర్ న్యూస్(సూర్య):**
ఉమ్మడి వరంగల్ జిల్లాలోని చారిత్రక ఆలయాలు, కాకతీయ వారసత్వ సంపదను పునరుద్ధరించాలంటూ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, గండ్ర సత్యనారాయణ, కె ఆర్ నాగరాజు, ఎమ్మెల్సీ బసవరాజ్ సారయ్యలతో కలిసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య బుధవారం కేంద్ర పర్యాట, సాంస్కృతిక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. బుధవారం జరిగిన ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లాలోని పలు ఆలయాల అభివృద్ధిపై కేంద్ర మంత్రితో సుదీర్ఘంగా చర్చించారు. తెలంగాణ రాష్ట్ర సంస్కృతి, ఆధ్యాత్మిక వారసత్వాన్ని భవిష్యత్ తరాలకు అందించాలంటే ఆలయాల పునరుద్ధరణ పనులు చేపట్టాల్సిన అవసరం ఉందని కేంద్ర మంత్రికి ఎంపీ వివరించారు. ఆలయ పునరుద్ధరణతో స్థానికంగా ఉపాధి అవకాశాలు కూడా పెరుగుతాయని తెలిపారు. ప్రధాన ఆలయాలకు కేటాయించాల్సిన నిధుల వివరాలను కూడా కేంద్ర మంత్రికి అందజేశారు. అందులో భాగంగా వరంగల్ వేయి స్తంభాల ఆలయంలోని కల్యాణ మండపం మరమ్మతులు, విగ్రహ ప్రతిష్టాపన, పార్కింగ్, శౌచాలయాల కోసం 75 కోట్లు. శ్రీ భద్రకాళి ఆలయంలోని మహా మండపం పునర్నిర్మాణం, పర్యాటక సదుపాయాల కోసం 100 కోట్లు. చిల్పూర్ మండల కేంద్రంలోని లోని శ్రీ బుగులు వెంకటేశ్వరస్వామి ఆలయం (తెలంగాణ తిరుపతి) లోని భక్తుల వసతి గదులు, కొండపైకి రవాణా మార్గం కోసం 9.97 కోట్లు. భూపాలపల్లి జిల్లాలోని నపాక ఆలయం, కోటగుళ్ళు, రెడ్డి గుడి ప్రత్యేక శిలలపై నిర్మితమైన ఆలయాల పునరుద్ధరణకు నిధులు కేటాయించాలని కోరారు. అలాగే వరంగల్ కోటలో ఉన్న 14 ఆలయాలకు పునరుద్ధరణ పనులకు విధులు కేటాయించాలని ఎంపీ కేంద్రమంత్రి కోరారు. మొత్తం 185 కోట్లతో ఆలయాల పునరుద్ధరణ పనులు చేపడితే వరంగల్ నగరం ఆధ్యాత్మిక, సాంస్కృతిక పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్ద పడుతుందని తెలియజేశారు. వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య విజ్ఞప్తుల పట్ల సానుకూలంగా స్పందించిన
కేంద్ర పర్యాటక, సాంస్కృతిక మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ వరంగల్ ప్రాచీన ఆలయాలను ప్రసాద్ పథకం లో చేర్చనున్నట్లు హామీ ఇచ్చారు. ఈ మేరకు వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య ఎమ్మెల్యేలు కేంద్రమంత్రకి కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఘనంగా బోనాల సమర్పణ



**ఇనుగుర్తి, ఆగస్టు 06, మేజర్ న్యూస్ (సూర్య):**
ఇనుగుర్తి మండలంలోని చిన్ననాగారం, చిన్న ముప్పారం, అయ్యగారి పల్లి, కోమటిపల్లి గ్రామాల ప్రజలంతా బుధవారం ముత్యాలమ్మ తల్లికి ఘనంగా బోనాలను సమర్పించారు. మండలంలోని మహిళలు ఇంటి నుండి బోనం ఎత్తుకొని,పోతురాజుల నృత్యాలతో డప్పు చప్పుల నడుమ డిజె సౌండ్ బాక్స్ పాటలతో ఊరేగింపు నిర్వహించి అత్యంత భక్తిశ్రద్ధలతో ముత్యాలమ్మ తల్లికి బోనాలను సమర్పించారు. మండల కేంద్రంలో సుంకనపల్లి రాకేష్ మరియు మిత్ర బృందం ఆధ్వర్యంలో సుమారు 1,50,000 రూపాయలతో నిర్వహించిన పోతురాజులతో పలరం బండి ఊరేగింపు, ప్యాడ్ బ్యాండ్, డిజె సౌండ్ బాక్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

## ఉపాధి హామీ పథకంపై సామాజిక తనిఖీ ప్రజావేదిక...

**స్టేషన్ ఘనపూర్, ఆగస్టు06,మేజర్ న్యూస్(సూర్య):**
జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో విజయశ్రీ అధ్యక్షతన 1-04-2024 నుంచి 31-03-25 వరకు జరిగిన ఉపాధిహామీ పనులపై సామాజిక తనిఖీ ప్రజా వేదికను చివరి రోజైన బుధవారం నిర్వహించారు. ఈ ప్రజా వేదికలో ప్రొసీడింగ్ అధికారి అడిషనల్ డిఆర్డిఓ చంద్రశేఖర్, ఎంపీడీవో విజయశ్రీ,పీఆర్ ఏఈ రామకృష్ణారావు, డిస్టిక్ విజిలెన్స్ మానిటరింగ్ అసిస్టెంట్ మేనేజర్ సంధ్యారాణి, ఎంపీఓ నరసింహారావు , అదనపు క్వాలిటీ కంట్రోల్ ఆఫీసర్ వర్ధన్ రెడ్డి, ఏపీవో ప్రేమయ్య,, ఈసీ కిరణ్, టెక్నికల్ అసిస్టెంట్లు జాంబ సునీత ,కరుణాకర్ కంప్యూటర్ ఆపరేటర్లు మీనాక్షి రవి, పంచాయతీ కార్యదర్శులు సామాజిక తనిఖీ బృందం స్టేట్ టీం మేనేజర్ అంజగౌడ్ ఎస్ఆర్పి నర్సయ్య డిఆర్పి, ఫీల్డ్ అసిస్టెంట్లు వర్కింగ్ మెట్లు, ఉపాధి హామీ కూలీలు పాల్గొనడం జరిగింది.



## ముత్యాలమ్మ తల్లి గుడిని సందర్శించిన మున్సిపల్ కమిషనర్ ప్రసన్న రాణి..

**కేసముద్రం,ఆగస్టు 6:**



కేసముద్రం స్టేషన్ లో ఈ నెల 10వ తేదీన (ఆదివారం) నిర్వహించనున్న ముత్యాలమ్మ తల్లి బోనాల పండుగ పురస్కరించుకుని కేసముద్రం మున్సిపల్ కమిషనర్ ప్రసన్న రాణి బుధవారం ముత్యాలమ్మ గుడిని సందర్శించి, ప్రజలు సుఖ సంతోషా లతో,ఆయురారోగ్యాలతో వర్ధిల్లేలా చూడాలని ముత్యాలమ్మ తల్లిని వేడుకున్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ ప్రసన్న రాణి సిబ్బందికి గుడి చుట్టు ఉన్న చెత్త చెదారమును తొలగించి శుభ్రం చేయాలని, బోనాల పండుగ రోజున పోతురాజు వేషాలతో శివసత్తులతో, కళా కారులతో ఘనంగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ముత్యా లమ్మ కమిటీ అధ్యక్షులు జాటోత్ హరీష్ నాయక్, మాజీ ఉపసర్పంచ్ ముత్యాల శివకుమార్, మాజీ వార్డ్ మెంబర్ బాలునాయక్,బాదావత్ సుమన్,మున్సిపల్ వార్డ్ ఆఫీసర్ సింగని ప్రభాకర్ తో పాటు పలువురు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన నాయకులు

**నర్సంపేట ఆగస్టు 6 మేజర్ (న్యూస్ )సూర్య**



బోడ రవీందర్ నాయక్ కాంగ్రెస్ ఐ పార్టీ చెన్నారావుపేట మండలం ఎస్టీ సెల్ ఉప అధ్యక్షులు తండ్రి బోడ లచ్య నాయక్, అనారోగ్యరీత్య బాగులేనందున పాపయ్యపేట లో వారి స్వగృహంలో మరణించారు పార్థివ దేహానికి, జాటోతు యాకుబ్ నాయక్, ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్టు అసోసియేషన్ వరంగల్ జిల్లా అధ్యక్షులు,బోడ సంపత్ బి ఆర్ ఎస్ నాయకులు, బోడ శివ, విద్యుత్ ఉద్యోగి,బోడ సమ్ము నాయక్ నాయక్,పుల్లయ్య పోడు సర్పంచ్ , బోడ భద్రు నాయక్ ధర్మ తండా టిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు,పూలమాల వేసి నివాళులర్పించారు, అనంతరం కుటుంబ, కుటుంబ మనోధైర్యం అందించారు

## బోనాల పండుగకు హాజరై అమ్మవారికి పట్టు వస్త్రాలను సమర్పించిన ఝాన్సిరెడ్డి

**పాలకుర్తి ఆగస్ట్ 06 మేజర్ న్యూస్ (సూర్య)**
పాలకుర్తి మండలం,దర్ధపల్లి గ్రామంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించిన బోనాల పండుగలో టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ హనుమాండ్ల ఝాన్సిరెడ్డి పాల్గొని అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించారు. బోనాల పండుగ తెలంగాణ రాష్ట్రం యొక్క ఆరాధనా సంప్రదాయానికి ప్రతీకగా నిలుస్తుందని,ఇలాంటి పండుగలు సాంప్రదాయాలను కొత్త తరాలకు పరిచయం చేస్తాయని,మహిళల భక్తి శ్రద్ధకు,సమాజంలో వారి పాత్రకు బోనాల పండుగ ప్రతిరూపమని ఝాన్సీరెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ,మండల అధ్యక్షుడు గిరగాని కుమార స్వామి,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,మహిళా నాయకురాళ్లు,యువజన నాయకులు,గ్రామస్తులు,భక్తులు పాల్గొన్నారు.



## అంగరంగ వైభవంగా ముత్యాలమ్మ తల్లికి బోనాలు



**మహబూబాబాద్ టౌన్ ఆగష్టు 06 మేజర్ న్యూస్ (సూర్య)**
మహబూబాబాద్ పట్టణంలోనే స్థానిక హనుమంతు నగర్ కాలనీలో బోనాల పండగ అంగరంగ వైభవంగా జరిగింది. శ్రావణమాసం బుధవారం బుధవారం కావడంతో బోనాల పండుగకు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని బ్యాండ్ మేళాలతో ముత్యాలమ్మ తల్లికి చాలా ఇష్టమైన చీరే సారె, చిన్నపిల్లలుతో కల్లు కావడి వచ్చి, వెండి కళ్ళను తీసుకోవచ్చు ముత్యాలమ్మ తల్లికి బోనాలు సమర్పించారు. పిల్లా పాపా, పాడి పశువులు చల్లగా చూడాలన తల్లిని భక్తులు వేడుకున్నారు.

## మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి : ఎస్ఐ సాయిబాబు

**భీమదేవరపల్లి, ఆగస్టు 06(మేజర్ న్యూస్ సూర్య):**



మత్తు పదార్థాలకు అలవాటుపడి భవిష్యత్ ను నాశనం చేసుకోవద్దని ముల్కనూర్ ఎస్ఐ సాయిబాబు అన్నారు. డ్రగ్స్ వ్యతిరేక వారోత్సవాలను పురస్కరించుకొని ముల్కనూర్ పోలీసుల ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ఏకేవిఆర్ జూనియర్ కళాశాలలో బుధవారం యువతకు డ్రగ్స్ పై అవగాహన కల్పించారు. గంజాయిని విద్యార్థులకు అలవాటు చేసే తీరు, డ్రగ్స్ వల్ల కలిగే నష్టాలపై ఎస్ఐ అవగాహన కల్పించారు. ప్రజలను విద్యార్థులే ముందుండి చైతన్యపర్చాలన్నారు. డ్రగ్స్‌కు అలవాటు పడితే మనస్సు మన ఆధీనంలో ఉండదన్నారు. ఎవరైనా డ్రగ్స్ వినియోగిస్తున్నా, విక్రయించినట్లు తెలిసినా పోలీసులకు సమాచారం అందించాలని, అప్పుడే డ్రగ్స్ రహిత సమాజం సాధ్యమవుతుందన్నారు. అనంతరం కళాశాలలో నిర్వహించిన శ్రీ ఆచార్య జయశంకర్ జయంతి కార్యక్రమంలో ఎస్ఐ సాయిబాబు పాల్గొన్నారు. ఇందులో కళాశాల ప్రిన్సిపల్ భూపతి శ్రీకాంత్, అధ్యాపక బృందం రాంబాబు, హరికృష్ణ, గుంటి ఓదేలు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీలో ధర్నా కార్యక్రమంలో పాల్గొన్న జనగామ జిల్లా ఓబీసీసెల్ చైర్మన్ లోకుంట్ల ప్రవీణ్

**జనగామ టౌన్ జులై 6 మేజర్ న్యూస్ సూర్య**
ఈరోజు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని ఢిల్లీలో రాష్ట్ర ఓబీసీ సెల్ చైర్మన్ మరియు రాష్ట్ర బీసీ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్ తో కలిసి ధర్నాలో పాల్గొన్న జనగామ జిల్లా ఓబీసీసెల్ చైర్మన్ లోకుంట్ల ప్రవీణ్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు



### రైతులు నానో యూరియాను

# ప్రత్యామ్నాయంగా ఎంచుకోవాలి

**ఈ పాస్ మిషన్ ద్వారానే అమ్మకాలు జరుపాలి.**
**యూరియా ను అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు.**
**మహబూబాబాద్ జిల్లా వ్యవసాయ అధికారి విజయనిర్మల.**



**కురవి ఆగస్టు 6,మేజర్ న్యూస్ (సూర్య):**
యూరియా కొరతను ఆదిగమించడానికి రైతులు నానో యూరియా ను ప్రత్యామ్నాయం గా ఎంచుకోవాలని మహబూబాబాద్ జిల్లా వ్యవసాయ అధికారి విజయనిర్మల అన్నారు. బుధవారం కురవి మండలం లో మహబూబాబాద్ జిల్లా వ్యవసాయ అధికారి విజయనిర్మల విస్తృతంగా పర్యటించారు. మోదుగుల గూడెం లోని పౌల్ట్రీ ఫామ్, పలు ఎరువుల దుకాణాలను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విజయ నిర్మల మాట్లాడారు. రైతుల సంతకాలు తీసుకున్న తర్వాత మాత్రమే వారికి ఎరువులు అమ్మాలని, ఎరువుల అమ్మకాలు ఈ పాస్ మిషన్ ద్వారానే చేయాలని ఆదేశించారు .యూరియా నిల్వలను ఈపాస్ మిషన్లతో సరిపోల్చి తేడాలు ఉన్నాయెడల చర్యలు తీసుకుంటామని డీలర్లను హెచ్చరించారు. సొసైటీ పరిధిలో గల రైతులకు పలు సూచనలు చేశారు. రైతులు వినియోగించే యూరియాలో దాదాపు 35% యూరియా గాలిలో కలిసిపోవడానికి,నీళ్లలో కరిగి వృధాగా పోతుందని అన్నారు. యూరియా ను అధిక ధరలకు కఠిన చర్యలు తప్పవని అన్నారు. అధిక ధరలకు అమ్మినట్లయితే నేరుగా అధికారులకు ఫిర్యాదు చేయాలని రైతులను కోరారు. కార్యక్రమం లో మండల వ్యవసాయ అధికారి గుంటక నరసింహారావు, సీయిఓ జితేందర్, శ్రీపాల్, రాధాకృష్ణ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ జానపద సాంస్కృతిక పండుగ తీజ్



## మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి....

**కేసముద్రం,ఆగస్టు 6:**
రిభారతీయ జానపద సాంస్కృతిక పండుగ తీజ్ అని కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి అన్నారు. కేసముద్రం మండలం, కల్వల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో యందు తీజ్ పండుగ ఉత్సవాలు ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు రాచకొండ ఏకాంబరం అధ్యక్షతన నిర్వహిం చారు. కార్యక్రమానికి మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ..తీజ్ పండుగ గిరిజన సంప్రదాయ పండుగని, సాంఘిక సామరస్యానికి ప్రతీక, ప్రకృతి ప్రేమకు నిదర్శనం అని, ప్రతి సంవత్సరం శ్రావణ మాసంలో గిరిజన మహిళలు సాంప్ర దాయంగా ఈ పండగ జరుపుకుంటున్నారని, పాఠశాలలో సైతం సంస్కృతి సాంప్ర దాయాలను పెంపొందిం చడానికి ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. అదేవిధంగా ప్రాథమిక, ఉన్నత పాఠశాల విద్యార్థులకు వేం ట్రస్ట్ ద్వారా డైరీలు అందజేశారు. జిల్లా రోడ్ ట్రాన్స్ పోర్ట్ అథారిటీ సభ్యులు రావుల మురళి మాట్లాడుతూ విద్యార్థులు మంచి నడవడికను పెంపొందించుకోవడానికి చదువుతోపాటు సంస్కృతి సాంప్ర దాయాలు కూడా అవసరమని, ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా సాధ్యపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు గండి శ్రీనివాస్, గంట బాలకృష్ణారెడ్డి, శేఖర్ రెడ్డి, ఉపాధ్యాయ బృందం,బేతి సత్య నారాయణ,టి.సదానందం, వి.నాగేందర్, ఆర్ బిక్షపతి,ఎం.యాకాంబరం,బి రాజేంద్ర చారి,బి. బాల శౌరెడ్డి, కే రాములు,ఎం. శ్రీనివాస్, కే పార్వతి, ఎండి జుబేర్ అలీ, వి రాము, ఫిజికల్ డైరెక్టర్ కొప్పుల శంకర్. జి నాగరాజు, ఏ.లింగయ్య, రాధా, సీఆర్పీ ఉదయ్, సునీల్ తదితరులు పాల్గొన్నారు.





## 3 వ డివిజన్ లో ఘనంగా ప్రొఫెసర్ జయ శంకర్ జయంతి వేడుకలు

**ఎనమాముల ఆగస్టు 6 మేజర్ న్యూస్ సూర్య**
వరంగల్ 3వ డివిజన్ లో బి ఆర్ ఎస్ నాయకులు ప్రొఫెసర్ జయ శంకర్ సార్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమం లొ పండుగ రవీందర్ రెడ్డి, బొల్లం విజయ్, బోనాల సాల్దాన్, రవన్న, జన్ను కన్నయ్య, జన్ను సురేష్ తదితరులు పాల్గొన్నారు

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి మాత్రమే

# ఇసుక తరలింపు జరుగుతుంది

## కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు ఉప్పల సురేష్ బాబు




**దేవరుప్పుల ఆగస్టు 06 మేజర్ న్యూస్ (సూర్య):** దేవరుప్పుల మండల పరిధిలో గల వాగు నుండి ఇందిరమ్మ ఇండ్ల పేరుతో అక్రమ ఇసుక రవాణా జరుగుతుందని బీఆర్ఎస్ నాయకులు చేసే వదంతులు అవాస్తవమని, హాస్యాస్పదమని కాంగ్రెస్ పార్టీ మండల మాజీ అధ్యక్షులు ఉప్పల సురేష్ బాబు అన్నారు. బుధవారం మండల పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి టిపిసిసి ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు మండల పార్టీ అధ్యక్షులు నల్ల శ్రీరాములు సూచనలతో పత్రిక సమావేశం ఏర్పాటు చేసి మండల ముఖ్య నాయకులు మాట్లాడారు. కాంగ్రెస్ నాయకులు ఇందిరమ్మ ఇండ్ల పేరుతో అక్రమ ఇసుక రవాణాకు పాల్పడుతున్నారనడం అవివేకం, హాస్యాస్పదమని అన్నారు. అసలు ఇసుక రవాణా, ఇసుక దందాకు కేరాఫ్ అడ్రస్ బీఆర్ఎస్ అని, దేవరుప్పుల మండలంలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయించారని అందులో ఇండ్లకు భూమి పూజ చేశామని ఇందిరమ్మ ఇండ్లను నిర్మించుకునే లబ్ధిదారులకు అధికారులు మూడు విడతల్లో ఇసుక కూపన్లను తహసీల్దార్ ఆధ్వర్యంలో ఒక ప్రణాళిక ప్రకారం లబ్ధిదారులకు పర్మిషన్ ఇస్తున్నారని అందుకు ఇష్టానుసారంగా కాంగ్రెస్ నాయకులపై మాట్లాడడం సబబు కాదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని జీర్ణించుకోలేకనే ధర్నాలు, వినతి పత్రాలు అందిస్తున్నారని, మీరు అధికారంలో ఉన్నప్పుడు డబుల్ బెడ్రూం ఇండ్లు, చెక్ డ్యాంలు కాంట్రాక్టర్లకు అప్పజెప్పి వారితో కుమ్మక్కై ఇసుక లేని మండలంలో ఇసుకను టిప్పర్లతో ఇష్టానుసారంగా అమ్ముకుంది మీరు కాదా?దాదా సాహెబ్ కాలనీ నుండి అక్రమ ఇసుక రవాణా, ఇసుక దందాకు పాల్పడింది మీరు కాదా? కానీ ఏ రోజు మిమ్మల్ని విమర్శించలేదని, మీకు కుళ్ళు కుతంత్రాలు ఉండొచ్చేమోగాని, మాకు, మా నాయకురాల్లకు అలాంటివి లేవని, తప్పు చేస్తే ఎవరిని వదలమని, ఆఖరికి అది కాంగ్రెస్ కార్యకర్త అయినా సరే వదిలే ప్రసక్తే లేదని, మా నాయకురాల్లపై మాట్లాడేటప్పుడు నోరు అదుపులో పెట్టుకోవాలని, ట్రాక్టర్ లేని వాళ్ళకు ట్రాక్టర్ కొనిచ్చి ఇసుక అమ్మిచ్చిన చరిత్ర మాజీ మంత్రిది అని మండిపడ్డారు. ప్రజా ప్రభుత్వంలో ప్రజాసేవ చేస్తున్న మా నాయకురాళ్లపై బురదజల్లే ప్రయత్నం చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదని ఖబడ్దార్ అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ బీసి మైనారిటీ సెల్ మండల అధ్యక్షులు ఇనుముల నాగరాజు భూక్యా సజ్జన్ నాయక్ కాడబోయిన గణేశ్ మహమ్మద్ గులాం రసూల్ విజయ డైరీ జిల్లా చైర్మెన్ కాసారపు ధర్మారెడ్డి మండల యూత్ అధ్యక్షులు పులిగిల్ల వెంకన్న మండల నాయకులు బోనగిరి యాకస్వామి ఓడపల్లి రవీందర్ రెడ్డిరాజుల రమేశ్ తోటకూరి పాండుకృష్ణ దావెర అనిల్ గ్రామ పార్టీ అధ్యక్షుడు ఉప్పల ఉప్పలయ్య జక్కుల గంగరాజు మాజీ సర్పంచులు రెడ్డిరాజుల రమేశ్ కుర్నాల రవి మాజీ ఎంపిటిసి మహ్మద్ జాకీర్ ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షుడు కొంగరి ఉమేష్ పారిపెల్లి శ్రీనివాస్ బుర్ర ప్రభాకర్ దుద్దుల సత్తయ్య దౌపాటి రవి నర్సయ్య తీగల వెంకన్న చింత నిఖిల్ రవి రాజు మండల నాయకులు యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆచార్య జయశంకర్ వేడుకలు



**కురవి ఆగస్టు 6,మేజర్ న్యూస్ (సూర్య):** తెలంగాణ రాష్ట్ర సిద్ధాంతకర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలను బుధవారం కురవి మండల కేంద్రంలో బి ఆర్ ఎస్ వి మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు గుగులోత్ రవినాయక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వారి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా రవినాయక్ మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి కృషిచేసిన గొప్ప మేధావి జయశంకర్ సార్ అని అన్నారు. ఉద్యమంలో మేధావి వర్గాన్ని ప్రభావితం చేసి రాష్ట్ర ఆవిర్భావానికి తన జీవితాంతం కృషి చేసిన మహోన్నత వ్యక్తి అని అన్నారు. 60 ఏళ్ల ఆకాంక్ష నెరవేరడానికి కళ సాకారం కావడానికి కారణమైన వ్యక్తి ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సార్ అని అన్నారు . తెలంగాణ ఉద్యమం గురించి మాట్లాడుకున్నా, రాష్ట్ర సాధన గురించి చెప్పుకున్నా, ఆయన ప్రస్తావన లేకుండా ఉండదని అన్నారు. తొలిదశ ఉద్యమం నాటి నుంచి స్వరాష్ట్రం సాకారమయ్యే వరకూ తెలంగాణ ఉద్యమ ప్రతి అడుగులో ఆచార్యుని ముద్ర కనిపిస్తుందని అనిఅన్నారు. కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ నాయకులు కిన్నెర మల్లయ్య,బండి దీపక్ గౌడ్, మాజీ ఎంపీటీసీ చిన్నం భాస్కర్,జాగృతి జిల్లా నాయకులు మంద కృష్ణ, అయిలీ వీరేందర్, బుడిగే మధు, భూక్య శ్రీనివాస్ ,కృపాకర్, హాథీరామ్,మోడెం రాంబాబు,మంద సంతోష్, రడం ఉపేందర్,ఎల్దీ విజయ్, ఐలి సత్యం తదితరులు పాల్గొన్నారు.



## బోనం ఘనం.

**గార్ల అగష్టు 6 మేజర్ న్యూస్ (సూర్య)**

శ్రావణ మసాన్ని పురస్కరించుకొని గార్ల పట్టణ కేంద్రం లో బుధవారం మహిళలు బోనం ఎత్తుకొని డప్పు చప్పుల్లతో డిజే పాటలతో అలయానికి చేరుకొని ముత్యాలమ్మ తల్లికి ఘనంగా మొక్కులు నిర్వహించారు. అలాగే ప్రతి సంవత్సరం ఆనవా యితి ప్రకారం ఈ సంవత్సరం కూడ గౌడ సంఘం ఆధ్వర్యంలో ముత్యలమ్మ తల్లికి బోనం మొక్కు చెల్లించారు.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేసిన డిఎంహెచ్వో

**భీమదేవరపల్లి, ఆగస్టు 06(మేజర్ న్యూస్ సూర్య):**



హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని వంగర ఉన్నతశ్రేణి ప్రభుత్వ ఆసుపత్రిని బుధవారం డిఎంహెచ్వో డా. అప్పయ్య ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలోని ఓపి రిజిస్టర్, ఔషధాల ఇండెంట్, ఎన్ సి డి స్క్రీనింగ్, ఫీవర్ సర్వే, డ్రై డే కార్యక్రమం, సిబ్బంది పనితీరును పరిశీలించారు. రోగులకు అందిస్తున్న వైద్య సేవలు, ఫార్మసీ నిర్వహణకు సంబంధించిన వివరాలను వైద్యాధికారులను అడిగి తెలుసుకున్నారు. తీవ్రమైన పోషకాహార లోపం, మితమైన పోషకాహార లోపం పిల్లలను మానిటరింగ్ చేస్తున్న తీరును పరిశీలించి, పలు సూచనలు చేశారు. ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్య పెంచడంతోపాటు, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్య సిబ్బందికి సూచించారు. అనంతరం వంగర, భీమదేవరపల్లి గ్రామాల్లోని సబ్ సెంటర్ లను సందర్శించారు. ఈ కార్యక్రమంలో డా. రెహమాన్, డా. రుబీనా, డా. రాజశేఖర్, అశోక్ రెడ్డి, ఫార్మసీ ఆఫీసర్ వెంకటేశ్వర్ రెడ్డి, నర్సింగ్ ఆఫీసర్ అరుణ, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా పెద్ది సుదర్శన్ రెడ్డి జన్మదిన వేడుకలు

**నర్సంపేట ఆగస్టు 6 మేజర్ (న్యూస్) సూర్య**



చెన్నారావుపేట మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బాల్నే వెంకన్న ఆధ్వర్యంలో నర్సంపేట అభివృద్ధి ప్రదాత,పేదల పెన్నిధి, తెలంగాణ ఉద్యమ నేత పెద్ది సుదర్శన్ రెడ్డి ఘనంగా జన్మదిన వేడుకలు ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బాల్నే వెంకన్న మాట్లాడుతూ చెన్నారావుపేట మండలంలో అన్ని గిరిజన గ్రామాలలో సిసి రోడ్లు, బీటి రోడ్లు.బ్రిడ్జిలు, మహిళా సంఘాల భవనాలు,ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు.కార్యకర్తలకు,నాయకులు. హాస్పటల్లో ఉన్నారు అన్న అంటే ముందే ఎల్ ఓ సి ఇప్పిచ్చే వారు నేనున్నా అని భరోసా ఇచ్చే నాయకుడు, మరియు అలాంటి నాయకుడు మనకు దొరకడం మన అదృష్టంగా భావించాలి అని అన్నారు ఈ కార్యక్రమంలో: మాజీ ఎంపీపీ, సొసైటీ చైర్మన్,మండల ఉపాధ్యక్షులు,మండల అధికార ప్రతినిది,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ లు,సొసైటీ డైరెక్టర్లు,మండల ప్రధాన కార్యదర్శిలు, మండల ప్రచార కార్యదర్శిలు,కార్యదర్శులు,మండల యూత్ ప్రెసిడెంట్, మండల మాజీ ప్రజా ప్రతినిధులు,మాజీ సర్పంచ్లు,మాజీ ఎంపీటీసీలు,మండల సోషల్ మీడియా ఇన్చార్జ్,అన్ని గ్రామాల పార్టీ అధ్యక్షులు, మాజీ వార్డ్ మెంబర్లు, గ్రామ కమిటీ నాయకులు,మండల నాయకులు,ముఖ్య కార్యకర్తలు,బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు.తదితరులు ముఖ్య నాయకులు పాల్గొన్నారు

## డాఫోడిల్స్ పాఠశాలలో సైబర్ నేరాలపై,

# షీ టీమ్ అవగాహన సదస్సు



**నర్సంపేట ఆగస్టు 6 మెజర్ (న్యూస్ )సూర్య**

విద్యార్థులు సోషల్ మీడియాకి దూరంగా ఉండాలని మహిళల పై జరిగే నేరాలు, అఘాయిత్యాలు పెరుగుతున్న నేటి కాలంలో నేరాల అదుపులో విద్యార్థులు కీలకపాత్ర పోషించాలని, జాగ్రత్తతో మెలగడం వల్ల నేరాలను అదుపు చేయవచ్చని నర్సంపేట షీ టీమ్ ఎస్సై స్వాతి అన్నారు. బుధువారం నర్సంపేట పట్టణ కేంద్రం లోని డఫోడిల్స్ (సి.బి.యస్.ఈ) పాఠశాలలోనీ చెర్మన్ చింతల నరేందర్ ఆధ్వర్యంలో తెలంగాణ జాతిపిత ఆచార్య జయశంకర్ జయంతిని డాఫోడిల్స్ పాఠశాల లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిధిగా షీ టీమ్ ఎస్సై స్వాతి పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ జయంతి సందర్భంగా పాఠశాలలో సైబర్ నేరాలపై మోటివేషన్ తో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా షీ టీమ్ ఎస్సై స్వాతి మాట్లాడుతూ... సైబర్ నేరాలు బాగా పెరిగాయని, ఆన్‌లైన్ మోసాలు ఎక్కువగా జరుగుతున్నాయన్నారు. వాట్సప్‌లో వచ్చే లింక్‌లు ఓపెన్ చేయొద్దని అన్నారు. సైబర్ నేరాల్లో విద్యావంతులే అధికంగా మోసపోతుండడం బాధాకరమన్నారు. ప్రజల బలహీనతలే సైబర్ నేరగాళ్లకు బలంగా మారిందన్నారు. మారుతున్న టెక్నాలజీతో మోసగాళ్లు చెలరేగిపోతున్నారన్నారు. అప్రమత్తంగా ఉంటేనే నష్టం జరగదన్నారు. విద్యార్థులు ఈవ్ టీజింగ్, ర్యాగింగ్ పై అవగాహన పెంచుకోవాలని అన్నారు. ముఖ్యంగా అమ్మాయిలు ఫేస్ బుక్, ఇన్‌స్టా గ్రామ్ లాంటి సోషల్ మీడియాలో వ్యక్తిగత ఫోటోలు, వివరాలు పంచుకోవడంలో జాగ్రత్త వహించాలని, సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. విద్యార్థులు ఎవరి నుండైన ఇబ్బందులకు గురైనప్పుడు, ఎవరైనా అనుచితంగా, అసభ్యంగా ప్రవర్తించినట్లైతే ధైర్యంగా షీ టీమ్ కు తక్షణమే100,లేదా 1930లో ఫిర్యాదు చేయాలన్నారు. విద్యార్థులు మొబైల్ వినియోగాన్ని ఎంత తక్కువ వినియోగిస్తే అంత మంచిదన్నారు. చదువుకునే వయసులో ఇతర వ్యాపకాలు పెట్టుకోకుండా ఉండాలన్నారు. సమాజంలో జరుగుతున్న ప్రతి అంశాన్ని గమనించాలన్నారు. తల్లితండ్రులు తమ పిల్లల కోసం పడుతున్న శ్రమను గుర్తించి, ఉన్నత లక్ష్యంతో ముందుకు సాగాలనీ అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులకు విద్య తోపాటు ఇలాంటి కార్యక్రమాలు నిర్వాహించిన పాఠశాల చెర్మన్ చింతల నరేందర్ కు ఎస్సై స్వాతి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కానిస్టేబుల్ లు షీ టీమ్ సిబ్బంది, పాఠశాల సెక్రటరీ సాయి కీర్తనరోహిత్ ,డీన్ఇందుమతి,ప్రధానోపాద్యాయులు అజీముద్దీన్, ఉప ప్రధానోపాధ్యాయులు సి. హెచ్ రీటా, వాచ్. ఆర్. డి విజయలక్ష్మి, శశికల,కిరణ్మయి,ఎన్ సి సి కేర్ టెకర్ వెంకటరత్నం,ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## గౌడ యువజన సంఘం మండల అధ్యక్షునిగా అయిలి వీరేందర్ గౌడ్.

**కురవి ఆగస్టు 6, మేజర్ న్యూస్ (సూర్య):**



మహబూబాబాద్ జిల్లా కురవి మండల గౌడ యువజన సంఘం అధ్యక్షులుగా మోదుగుల గూడెం గ్రామానికి చెందిన అయిలి వీరేందర్ గౌడ్ ను ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు జిల్లా పరీశీలకులు ముంజాలరాజేందర్ గౌడ్ ,గౌడ యువజన విభాగం జిల్లా అధ్యక్షులు బండిదీపక్ గౌడ్ ,జిల్లా గౌరవ అధ్యక్షులు నలమాస.సాయి,జిల్లా ఉపాధ్యక్షులు గాడిపెల్లి చరణ్ లు సంయుక్తం గా వెల్లడించారు.బుధవారం కురవి మండల కేంద్రం లో ఎన్నికను నిర్వహించారు.ఈ సందర్భంగా దీపక్ గౌడ్ మాట్లాడుతూ జిల్లాల్లో గౌడ యువజన సంఘం నిర్మాణం లో భాగంగా లక్ష్యంతో ముందుకు వచ్చి మొదటగా మహబూబాబాద్ జిల్లాల్లో అన్ని గౌడ సంఘాల ఆధ్వర్యంలో జిల్లా యువజన సంఘం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. కమిటీ లో అధ్యక్షులు గా మోదుగుల గూడెం గ్రామనికి చెందిన అయిలి వీరేందర్ గౌడ్అధ్యక్షులుగా , ప్రధాన కార్యదర్శి గా బుడిగెమదు ఉపాధ్యక్షులు గాబండి.మహేష్ గౌడ్ ,తాళ్ళపల్లీ.సాయికృష్ణ గౌడ్ కోశాధికారిగా మోడెంరాంబాబు గౌడ్ ఎన్నికైనట్లు వారు తెలిపారు.అనంతరం అయిలి వీరేందర్ మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన జిల్లా గౌడ సంఘం నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో గౌడసం ఘం యువజననాయకులు దయ్యాలశ్రీధర్,ఎల్ది విజయ్,రడం ఉపేందర్, అయిలిఅశోక్ అయిలిశశిభాను,మంద సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలతో వేడుకున్న గ్రామ ముత్యాలమ్మ బోనాలు



**నెల్లికుదురు ఆగస్టు6,మేజర్ న్యూస్ (సూర్య)**

ముత్యాలమ్మ బోనాలకు చీకటిలో వీధి దీపాలు లేక ముత్యాలమ్మకు సరైన దారి లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం మండలంలోని రావిరాల గ్రామంలో వెయ్యికళ్ల ముత్యాలమ్మ కు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బండపల్లి కృష్ణ ముదిరాజ్ సంఘం నాయకులు మద్ది నరేష్ తో కలిసి గ్రామ ముత్యాలమ్మకు సల్వ పందిర్లతో ఘనంగా ఆహ్వాన పలికారు. అనంతరం గ్రామస్తులు మాట్లాడుతూ గ్రామంలోని ముత్యాలమ్మకు పోయేదారిని ఎలాంటి సదుపాయాలు కల్పించగలరని ఆవేదన వ్యక్తం చేశారు. వీధి దీపాలు లేక, ముత్యాలమ్మకు వెళ్ళు దారిని చుట్టూ పొద కంపలతో వెళుతూ ముత్యాలమ్మ చుట్టు కనీస సౌకర్యాల ఏర్పాటు చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. మా గ్రామాన్ని పట్టించుకునే నాధుడే లేడని వాపోతున్నారు. గ్రామంలో టీ వలే వరదలో కొట్టుకుపోయి అనేక సమస్యలతో ఉన్నప్పటికీ గ్రామస్తులు అధికారులు ఇప్పటికైనా స్పందించి చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుకుంటున్నారు. అక్కరసాగరు, మొలంగూరి రమేష్, కనుకుంట్ల శ్రీకాంత్,భీష్మ, మార్క రాజేష్ తదితరులు ఉన్నారు



## పేద విద్యార్థులకు ప్రోత్సాహం ఆదర్శం కావాలి




**మహబూబాబాద్ ఆగస్టు 06 మేజర్ న్యూస్ (సూర్య)**

చదువుకోవాలనే పట్టుదలతో ఉన్న పేద విద్యార్థులకు ఆర్థికంగా భరోసా కల్పించేందుకు ముందుకు వచ్చిన డాక్టర్ కల్వకూరి చంద్రశేఖర్ రావు సేవనిరతి గొప్పదని లయన్స్ క్లబ్ ఆఫ్ మహబూబాబాద్ అధ్యక్షులు డాక్టర్ బి. వీరన్న అన్నారు. మహబూబాబాద్ పట్టణానికి చెందిన డాక్టర్ కల్వకూరి చంద్రశేఖర్ పుట్టినరోజు సందర్భంగా స్థానిక లయన్స్ భవన్ లో నిర్వహించిన కార్యక్రమానికి డాక్టర్ వీరన్న అధ్యక్షత వహించి ప్రసంగించారు. పేదరికంలో ఉన్న ఐదుగురు పిల్లలు ఒక్కొక్కరికి రూ. 20 వేల ఆర్థిక సాయం తన పుట్టిన రోజు సందర్భంగా అందించి ఎందరికో ఆదర్శంగా నిలిచారని తెలిపారు. ఎంతో దాతృత్వం కలిగిన లయన్స్ సభ్యులు క్లబ్ లో ఉండటం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఉన్నత విద్య కోసం పరితపించే పేద విద్యార్థులకు క్లబ్ ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందన్నారు. డాక్టర్ చంద్రశేఖర్ సేవలను ఇతర లయన్స్ క్లబ్ పెద్దలు కొండపల్లి కేశవరావు, రావుల రవిచందర్ రెడ్డి, డాక్టర్ వి. జగన్మోహనరావు తదితరులు కొనియాడారు. ఈ సందర్భంగా వండర్ కిడ్స్ విద్యార్థులు ఎస్కే. అశ్రర్, ముజమిల్, జోయా, వర్నాటైల్ విద్యార్థినీ కే. గీతిక, శ్రీ చైతన్య విద్యార్థి జి. సాయిరాంలకు ఒక్కోక్కరికీ రూ. 20 వేల నగదు చంద్రశేఖర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సెక్రటరీ పరకాల రవీందర్ రెడ్డి, కోశాధికారి కొండపల్లి కరుణాకర్ రెడ్డి, సభ్యులు మాలె కాశీనాథ్, సాదుల సురేష్ బాబు, పమ్మి సనాతనాచారి, ఆల్టెక్ రమేశ్, పి. లక్ష్మి నారాయణ, అనుమాల సిద్దార్థ,తదితరులు పాల్గొన్నారు.



# పుట్టిన బిడ్డకు తల్లిపాలే అమృతం

## ఐసిడిఎస్ సూపర్వైజర్ శ్రీదేవి

**దేవరుప్పుల ఆగస్టు 06 మేజర్ న్యూస్ (సూర్య):**
ప్రతి ఏడాది ఆగస్టు 1 నుంచి తల్లిపాల వారోత్సవాలు ప్రారంభమవుతాయి. బిడ్డ పుట్టిన గంటలోపే పాలిచ్చేలా తల్లికి సాయం చేయాలన్నదే వారోత్సవాల ఉద్దేశం ఐసిడిఎస్ సూపర్వైజర్ శ్రీదేవి అన్నారు. అందులో భాగంగానే బుధవారం మండలంలోని పెద్దమడూరు గ్రామంలో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమ్మపాలు అమృతం, నవజాత శిశువు ఆరోగ్యంగా పెరగడానికి తల్లిపాలు ఎంతగానో దోహదపడతాయని అన్నారు. ప్రకృతి సిద్ధంగా లభించే పాలు బిడ్డకు ఎంతో మేలు చేస్తాయని తల్లి పాలల్లో వివిధ రకాల పోషకాలు ఉంటాయని అవి శిశువు పెరుగుదలకు ఉపకరిస్తాయని అనారోగ్య సమస్యలు రాకుండా ఉండాలంటే అ పోహలు వీడి తప్పకుండా బిడ్డకు పాలు పట్టించాలనీ పుట్టిన వెంటనే బిడ్డకు గంటలోపు ముర్రుపాలు పట్టిస్తే సహజ రోగ నిరోధక శక్తి కలిగేలా చేస్తాయని అందుకే తల్లిపాలను అమృతంతో పోలుస్తారని లేత పసుపుపచ్చ రంగుతో కూడిన పాలను బిడ్డకు ఇవ్వడం వల్ల పసికందు మెదడు చురుకుగా పని చేయడంతోపాటు జ్ఞాపక శక్తి పెరిగేందుకు దోహదపడుతుందని గుండె, చర్మ, సంబంధ వ్యాధులు, ఉబ్బసం, ఆస్తమా, బీపీ, షుగర్ రాకుండా చేస్తాయని అవగాహన కల్పించారు. అనంతరం అన్నప్రాసన కార్యక్రమాన్ని ఘనంగా నిర్మించారు. ఈ కార్యక్రమంలో ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు పద్మజారాణి అంగన్వాడి టీచర్లు ఆయాలు ఆశ వర్కర్లు ఉమారాణి స్వరూప శ్యామలీల ఎలేంద్ర పూలమ్మ గర్భిణీ స్త్రీలు పిల్లల తల్లులు కిచోర బాలికలు చిన్నారులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రొఫెసర్ జయశంకర్ సేవలు చిరస్మరణీయం

**దేవరుప్పుల ఆగస్టు 06 మేజర్ న్యూస్ (సూర్య):**



ఆచార్య ప్రొఫెసర్ జయశంకర్ సార్ సేవలు చిరస్మరణీయమని దేవరుప్పుల ఎంపీడీవో తాటి సురేష్ కుమార్ అన్నారు. బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర సిద్ధాంతకర్త, జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో తో పాటు కార్యాలయ సిబ్బంది జయశంకర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఎంపీడీవో తాటి సురేష్ కుమార్ మాట్లాడుతూ సిద్ధాంతకర్తగా తెలంగాణ ప్రజల ఆకాంక్ష కోసం తన జీవిత కాలం రాష్ట్ర సాధనకే త్యాగం చేసిన మహనీయుడని వారు కొనియాడారు. ఆరు దశాబ్దాల పాటు తెలంగాణ రాష్ట్ర ఆవశ్యకతను ప్రపంచానికి చాటిచెప్పి ఉద్యమ స్ఫూర్తితో ప్రజలను చైతన్యం చేసిన గొప్ప వ్యక్తి అన్నారు. ఆయన జీవితం నేటి యువతకు ఆదర్శప్రాయం, స్ఫూర్తిదాయకమన్నారు. ఆయన స్ఫూర్తితో ప్రజలకు మరింత మెరుగైన సేవలందించి ప్రజల మన్ననలు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సూపరిండెంట్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గంగమ్మ ఇంటిని సందర్శించిన ఇటాలియన్స్ ..

## - బాలవికాస పనితీరు అభినందనీయం

**దంతాలపల్లి,ఆగస్టు 06 (సూర్య న్యూస్)**





మండలంలోని పెద్ద ముప్పారం గ్రామంలో బుధవారం రోజున ఉడుగుల గంగమ్మను ఇటాలియన్స్ ఫ్రాంచెస్క ఆల్బర్తో గార్లు సందర్శించి ఆమె చేసేటువంటి చూసిఇస్తరాకుల బిజినెస్ ను చూసి కూలి చేసుకునే స్థాయి నుండి బిజినెస్ చేసే స్థాయికి ఎదిగినందుకు గంగమ్మ ను పలుమార్లు అభినందించారు బాలవికాస చేసే కార్యక్రమాలు పథకాలు చాలా బాగున్నాయని ప్రశంసించారు గంగమ్మ సంతోషంగా బాలమ్మ ఇచ్చేటువంటి శిక్షణల ద్వారా ఎంతోమంది మహిళలం ఎదుగుతున్నామని సంతోషంగా చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలోబాలవికాస కోఆర్డినేటర్ అమూల్య బాలవికాస ప్రతినిధులు కందనూరు సుకన్య మార్గం శోభారాణి గుగ్గిళ్ల స్వర్ణలత చిలకమారి యాక లక్ష్మి స్వరూప రాణి పాల్గొనడం జరిగింది

# కలిసి పని చేసి ,సమస్యల పరిష్కరానికి కృషి చేద్దాం.

**కొత్తగూడ, ఆగస్టు 06 (మేజర్ న్యూస్ (సూర్య)**




ప్రజల సమస్యలను వెలికితీసి.వెలుగులోకి తెచ్చే జర్నలిస్ట్ లు, సమస్యల పరిష్కారం కోసం, శాంతిభద్రతల పరిరక్షణ కోసం నిరంతరం పనిచేసే మేము కలిసి పనిచేద్దాం అని. మండల వ్యాప్తంగా ఉన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అని కొత్తగూడ ఎస్ఐ రాజు కుమార్,ఎంపిడిఓ రోజా రాణి అన్నారు. నూతనంగా కొత్తగూడ ఎస్ .ఐ గా, ఎంపిడిఓ గా బాధ్యతలు స్వీకరించిన రాజు కుమార్,రోజా రాణి ను టియు డబ్ల్యూజే (ఐజేయు) కొత్తగూడ మండల అద్యక్షులు షైక్ సల్మాన్ పాషా ఆద్వర్యంలో ఆ..సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా ఈ అధికారులనును శాలువతో మరియు పూల మొక్క బహుకరించి సత్కరించారు.. ఈ..సందర్భంగా నూతన ఎస్ .ఐ ,ఎంపిడిఓ జర్నలిస్ట్ సంఘం నాయకులతో పలు అంశాలపై మాట్లాడారు. ఈ..కార్యక్రమంలో టియుడబ్ల్యూజే(ఐజేయు) మండల అద్యక్షులు షైక్ సల్మాన్ పాషా తో పాటు , జిల్లా నాయకులు శెట్టి పరుశురాం,ఉపాధ్యక్షులు గోగు విజయ్ కుమార్,దేసు వేంకటేశ్వర్లు, ప్రచార కార్యదర్శి తీగల ప్రేమ్ సాగర్, ముఖ్య సలాదారులు బొజ్జ సునీల్,చాపల శ్రీనివాస్ ,నాంపల్లి రాజు కుమార్,శ్రీహరి,భిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

# బోనమెత్తిన మాజీ మంత్రి ఎర్రబెల్లి



**పాలకుర్తి ఆగస్ట్ 06 మేజర్ న్యూస్ (సూర్య)**
పాలకుర్తి మండలం దర్దేపల్లి గ్రామంలో అంగరంగ వైభవంగా జరిగే దండెమ్మ తల్లి బోనాలకు మరియు పెద్దమ్మ తల్లి బోనాలకు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు హాజరై దండెమ్మ తల్లి బోనమెత్తి ప్రత్యేక పూజలు చేసి నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలోమండల నాయకులు,గ్రామ నాయకులు కార్యకర్తలు, యువజన నాయకులు సోషల్ మీడియా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నులి పురుగుపై అవగాహన సదస్సు

**మరిపెడ,ఆగస్టు 06,మేజర్ న్యూస్(సూర్య):**
మరిపెడ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ రవి ఆధ్వర్యంలో జాతీయ నులిపురుగుల దినోత్సవం ఆగష్టు 11న జరిగే కార్యక్రమం గురించి మండల స్థాయి అధికారులతో సమావేశం బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ కిరణ్ కుమార్,మరిపెడ ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి,ఎంపీఓ సోమ్లా నాయక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మరిపెడ ప్రాథమిక వైద్యాధికారి డాక్టర్ గుగులోతు రవి మాట్లాడుతూ నులిపురుగుల నివారణకు మరిపెడ మండలం పరిధిలో ఒకటి నుంచి 19 సంవత్సరాలు ఉన్న 20862 మంది పిల్లలకు ఆల్బండాజోలు టాబ్లెట్ ఇవ్వడం జరుగుతుందని వివరించారు. నులిపురుగులు ఉన్న పిల్లలు తరచుగా కడుపునొప్పి చెప్పడం ఆకలి మందగించడం,చదువుపై శ్రద్ధ తగ్గడం,రక్తహీనత,బరువు తగ్గడం,ఎదుగుదల లేకపోవడం వంటి లక్షణాలు కనిపించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పీహెచ్ఎన్ఓ మంగమ్మ,హెల్త్ సూపెర్వైసోర్ కృష్ణ,పల్లె దవాఖాన సిబ్బంది,ఐసీడీస్ సూపెర్వైసోర్ ఉష, టీచర్స్,పంచాయతీ కార్యదర్శులు,అంగన్వాడీ టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ మార్గదర్శి ప్రొఫెసర్ జయశంకర్ సార్



**దేవరుప్పుల ఆగస్టు 06 మేజర్ న్యూస్ (సూర్య):** తెలంగాణ సాధనే ఊపిరిగా జీవించిన మహోన్నత వ్యక్తి ఆచార్య జయశంకర్ అని, ప్రజా ఉద్యమాలకు మాట, పాట ద్వారా ఊపిరి నింపిన విప్లవకారుడు గద్దర్ అని కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు ఉప్పల సురేష్ బాబు అన్నారు. బుధవారం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు మండల పార్టీ అధ్యక్షులు నల్ల శ్రీరాములు సూచనలతో దేవరుప్పుల మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి జయంతి వేడుకలను పురస్కరించుకొని వారి చిత్రపటానికి, బహుజన యుద్ధనౌక ప్రజా గాయకుడు గద్దర్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి స్మరించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తొలి దశ ఉద్యమం ప్రారంభం నాటి నుండి మలిదశ ఉద్యమం వరకు తెలంగాణకు జరుగుతున్న అన్యాయన్ని ఎత్తిచూపుతూ ఉద్యమాన్ని సజీవంగా నిలిపిన మహనీయుడని కొనియాడారు. తెలంగాణ ఉద్యమంలో రాష్ట్రాన్ని దక్కించుకోవడానికి గద్దర్ పాట మూల స్తంభంగా నిలిచిందన్నారు. జయశంకర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ బీసి మైనారిటీ సెల్ మండల అధ్యక్షులు ఇనుముల నాగరాజు భూక్యా సజ్జన్ నాయక్ కాడబోయిన గణేశ్ మహమ్మద్ గులాం రసూల్ విజయ డైరీ జిల్లా చైర్మెన్ కాసారపు ధర్మారెడ్డి మండల యూత్ అధ్యక్షులు పులిగిల్ల వెంకన్న మండల నాయకులు బోనగిరి యాకస్వామి ఓడపల్లి రవీందర్ రెడ్డిరాజుల రమేశ్ తోటకూరి పాండుకృష్ణ దావెర అనిల్ గ్రామ పార్టీ అధ్యక్షుడు ఉప్పల ఉప్పలయ్య జక్కుల గంగరాజు మాజీ సర్పంచులు రెడ్డిరాజుల రమేశ్ కుర్నాల రవి మాజీ ఎంపిటిసి మహ్మద్ జాకీర్ ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షుడు కొంగరి ఉమేష్ పారిపెల్లి శ్రీనివాస్ బుర్ర ప్రభాకర్ దుద్దుల సత్తయ్య దౌపాటి రవి నర్సయ్య తీగల వెంకన్న చింత నిఖిల్ రవి రాజు మండల నాయకులు యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పదోన్నతిపై వెళ్లిన ఉపాధ్యాయునికి సన్మానం.

**బయ్యారం, మేజర్ న్యూస్ సూర్యఆగస్టు 6.**



బయ్యారం మండల కేంద్రంలోని ఎంపీపీఎస్ పీజీ రోడ్డు పాఠశాలలో ఎస్జిటీ ఉపాధ్యాయునిగా కొంతకాలం పనిచేసి ప్రమోషన్ పై ఎంపీ యుపిఎస్ కొత్తగూడ పాఠశాలకు వెళ్లిన ఉపాధ్యాయులు తీగల రమేష్ కీ పాఠశాల ఎచ్ఎం ఆర్.వెంకటేశ్వర్లు అధ్యక్షతన ఘనంగా ఆత్మీయ సన్మాన వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ దేవేంద్ర చారి,కాంప్లెక్స్ ఎచ్ఎంలు లింగరాజు,శ్రీనివాస్, ఉపాధ్యాయులు బయ్యారం వీరన్న,ఉప్పలయ్య,భావ్ సింగ్,భద్రు నాయక్,కుమారి, బసవ వెంకన్న, ప్రవీణ్,వెంకటరమణ సన్మాన గ్రహీత కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# యూరియా కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు.

**బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య ఆగస్టు 6.**



మండలంలోని ఎరువులు-పురుగు మందుల షాపులపై మహబూబాబాద్ డివిజన్ వ్యవసాయ సంచాలకులు శ్రీనివాసరావు ఫర్టిలైజర్,ఫెస్టిసైడ్స్ షాపులలో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు.బుధవారం బయ్యారం మండల కేంద్రంలోని లక్ష్మి గణేష్, రైతు-మిత్ర,కొత్తపేటలోని మదీనా ట్రేడర్స్,శ్రీ దివ్య ట్రేడర్స్,షాపులను ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు.దీనిలో భాగంగా ఫర్టిలైజర్స్ షాపుల్లో స్టాక్, స్టాక్ బోర్డు,బిల్ పుస్తకాలు పరిశీలించారు.ఎరువులు దుకాణాలు యజమానులు యూరియా కృత్రిమ కొరత సృష్టించినా,ఎక్కువ ధరలకు అమ్మినా,అట్టి వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.ఎరువుల షాపుల యజమానులను హెచ్చరించారు.ఈ యొక్క తనిఖీలలో మండల వ్యవసాయధికారి బి.రాంజీ, మహబూబాబాద్ టెక్నికల్ ఏవో రాజు, వ్యవసాయ విస్తరణ అధికారులు,నాగరాజు, ఫయాజ్ పాల్గొన్నారు.

# ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు

**గార్ల అగస్టు 6 మేజర్ న్యూస్ ( సూర్య )**



ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని పురస్కరించుకొని మండల కేంద్రం లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డా. డి. రాజు ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు. తెలంగాణ ఉద్యమంలో ప్రొఫెసర్ జయశంకర్ పోషించిన కీలక పాత్రను విద్యార్థులకు అధ్యాపకులు క్లుప్తంగా వివరించారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ రామ్మోహన్ రావు డాక్టర్ డి చార్లీ బి పున్నంచందర్ డాక్టర్ జి సుందరయ్య ఏ రాజేష్ ఎన్ స్వరూపరాణి కే హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# బయ్యారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన లెనిన్ వత్సల్ టోప్పో.

**బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య ఆగస్టు 6.** బయ్యారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేసిన జాయింట్ కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో ఈ సందర్భంగా వారు సీజనల్ వ్యాదులు రాకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు.పేషంట్లు వస్తున్నందున సిబ్బంది ఆసుపత్రి పరిసర ప్రాంతాలను నిత్యం పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు.వైద్యులు 24గంటలు అందుబాటులో ఉండాలని, మందులు సరిపడా నిల్వ ఉంచుకోవాలని,పారిశుద్ధ్యం విషయంలో అధికారులు క్షేత్రస్థాయిలో ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని, దోమల వ్యాప్తిని అరికట్టాలన్నారు. గ్రామాల్లో మెడికల్ క్యాంపులు, ర్యాపిడ్ టెస్టు నిర్వహించాలని, గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణ సమర్ధవంతంగా నిర్వహించాలని, నీటి నిల్వ ప్రాంతాల్లో బ్లీచింగ్ చేపించాలని, సీజనల్ న వ్యాదులపై ప్రత్యేక దృష్టి పెట్టి పనిచేయాలన్నారు.అనంతరం మండల కేంద్రములోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలను సందర్శించి 10 వ,తరగతి పాఠ్యాం శాలు,విద్యార్థుల ప్రోగ్రెస్ ను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యులు విజయకుమార్,ఎంపిడిఓ విజయలక్ష్మి,ఎమ్ఈఓ దేవేంద్ర చారి,పంచాయతీ కార్యదర్శి శ్రీధర్,ఏఎన్ఎమ్ లు,ఫార్మాసిస్టు రామ్ నర్సయ్య,ల్యాబ్ అసిస్టెంట్ పాల్గొన్నారు.



# రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇర్సులాపురం ఎంపీటీసీ బరిలో దొంతు నర్సయ్య.

**బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య ఆగస్టు 6.**

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇర్సులాపురం ఎంపీటీసీ బరిలో స్థానికుడు దొంతు నర్సయ్య గౌడ్ నిలబడడానికి సిద్ధంగా ఉన్నానని బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఇర్సులాపురం,కోటగడ్డ గ్రామ ప్రజలు అత్యధికంగా ఓట్లు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు.కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చెయ్యడానికి సిద్ధంగా ఉన్నానని,పార్టీ తరపున బి ఫామ్ ఇవ్వని యెడల ఇండిపెండెంట్ అభ్యర్థిగా నైనా పోటీ చేస్తానని రెండు గ్రామాల ప్రజలు నా వ్యక్తిత్వన్ని చూసి ఓటు వేసి గెలిపించాలని కోరారు.ప్రజల అభిష్టం మేరకు నేను ఎంపిటిసి కీ పోటీ చెయ్యడానికి నిర్ణయం తీసుకున్నానన్నారు.నేను గత 30 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో పనిచేస్తున్నానని,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు నా అభిమానులు అందరికీ తెలియజేస్తున్నా.పార్టీలు మారకుండా ఒకే పార్టీ ఉండి దశబ్దాలుగా జెండా మోస్తూ కోటగడ్డ గ్రామంలో 30 సంవత్సరాల నుండి నిజాయితీ ఉన్నానని అందరూ పార్టీలు మారిన నిజాయితీగా నేను కాంగ్రెస్ పార్టీ జెండా మోస్తూ ప్రజలందరికీ డాక్టర్ గా సేవలందిస్తూ ప్రజల మనసుల్లో స్థానం సంపాదించానని ఈ సారి స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండాను కోటగడ్డలో ఎగరేయడానికి సిద్ధంగా ఉన్నానన్నారు.ప్రజలు నా వైపు ఉన్నారని గెలుపు తప్పకుండ సాధిస్తానన్నారు.

# బదిలీ వేటు పడ్డా ఆగని...

# సూపర్వైజర్ రాజకీయం

**- సన్నిహితులతో ఉన్నతాధికారులకు లెటర్ల రాజకీయం...**

**సూపర్వైజర్ సుధను బదిలీ కాదు సస్పెండ్ చేయాలని డిమాండ్**

**దంతాలపల్లి,ఆగస్టు 06(సూర్య న్యూస్ ):** మండలంలో మరియు పెద్ద ముప్పారం సెక్టార్లు సూపర్వైజర్ గా పనిచేస్తున్న సుధా అంగన్వాడి టీచర్ల ఆ యాల పై అరాచకంగా వ్యవహరిస్తూ, మానసిక క్షోబకు గురిచేస్తుందని పత్రికల్లో వచ్చిన కథనాల,ఆధారంగా ఐసిడిఎస్ జిల్లా అధికారి శిరీష ఆదేశాల మేరకు సిడిపిఓ ఎల్లమ్మ విచారణ చేపట్టి,ఆమెపై బదిలీ వేటు వేసిన విషయం తెలిసిందే,అయినా కొంతమంది సన్నిహితులైన అంగన్వాడి టీచర్లను జిల్లా అధికారుల వద్దకు పంపించి నేను మంచిదాన్ని అంటూ ఇక్కడే ఉండేల చూడాలని,అనేక ప్రయత్నాలు చేస్తుందని ఆమె ఇదే ప్రాంతంలో ఉండడానికి అనేక ప్రయత్నాలు చేస్తూ రాజకీయం చేస్తుందని, అంగన్వాడి సిబ్బంది తెలియజేశారు,ఆమె వల్ల ఆత్మహత్యల్లే శరణ్యమని ఆమె వల్ల ఇబ్బంది పడ్డ అంగన్వాడీ టీచర్లు ఆయాలు ఆందోళన చెందుతున్నారు,ఇక ఆమె రాజకీయాలు మేము సాహించేది లేదని అన్నారు, ఆమె మాపై చేసిన ఆగడాలకు మేము తట్టుకోలేకపోయామని ఆమెను బదిలీ చేయడం కాదు వెంటనే సస్పెండ్ చేయ్యాలని కోరుతున్నారు,బదిలీ అయిన సుధా మరిపెడ మండలం తాళ్లఊకల్ కు ఇంకా బదిలీ పై వెళ్లకుండా దంతాలపల్లి మండలం ఆమె రాజకీయం ఏ మిటి...? ఇక్కడికి రావాల్సిన సూపర్వైజర్ ను ఇంకా పంపించకపోవడానికి అంతర్యం ఏమిటి..? అని సర్వత్ర ఉత్కంఠత నెలకొన్నది ఇకనైనా ఉన్నతాధికారులు స్పందించి వెంటనే బదిలీపై వెళ్లిన సూపర్వైజర్ బదిలీ తో పాటు సస్పెండ్ కుడా చేయాలని లేకుంటే ఉన్నత అధికారుల ఆఫీస్ల ఎదుట ఆందోళన చేపడుతామన్నారు, ఉన్నతాధికారులు మాట మార్చే మాకు చావులే శరణ్యమని పత్రికలో రిపోర్టర్ల తో తెలియజేస్తున్నారు



# నట్టల మందు పంపిణీ చేయాలి

**ఆత్మకూరు ఆగస్టు 06, మేజర్ న్యూస్ (సూర్య):**



గొర్రెలు మేకలకు నట్టలమందు పంపిణీచేసి రెండో విడత గొర్ల పంపిణీ రెండు లక్షల ద్వారా నగదు బదిలీ అమలు చేసి గొర్రెలు మేకల పెంపకం దారులకు న్యాయం చేయాలని గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి కాడబోయిన లింగయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు లేకుంటే పోరాటాలు తప్పవని హెచ్చరించారు. ఈరోజు గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం ఆత్మకూరు మండల కమిటీ ఆధ్వర్యంలో గొర్లు మేకలకు నట్టల మందులు పంపిణీ చేయాలని రెండో విడత గొర్ల పంపిణీ ప్రారంభించాలని గొర్ల కాపర్లకు కమ్యూనిటీ హాలు ఇవ్వాలని గొర్ల కాపరులు సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ స్థానిక తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేసి వినతి పత్రం తాసిల్దార్ ఎన్ జగన్మోహన్ రెడ్డి కి ఇచ్చారు. తహసిల్దారు స్పందిస్తూ ఈ సమస్యలను జిల్లా అధికారుల దృష్టికి తీసుకుపోతామని హామీ ఇచ్చినట్లు తెలిపారు అనంతరం మండల అధ్యక్షులు మిర్యాల కుమార్ అధ్యక్షతన బస్టాండ్ సెంటర్లో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా లింగయ్య హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు కామారెడ్డి లో జరిగిన బిసి డిక్లరేషన్ లో గొల్ల కురుమలకు గత ప్రభుత్వం గొర్లు పంపిణీ చేయకుండా డీడీలు కట్టించుకుని గొర్రెలు పంపిణీ చేయకుండా మోసం చేసింది మేము అధికారంలోకి వస్తే గొల్ల కురుమల అందరికీ ప్రభుత్వం ద్వారా గొర్ల పంపిణీ అమలు చేస్తామని ప్రకటించి కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పెట్టిందని అన్నారు అధికారంలోకి వచ్చిన తర్వాత గొర్ల పంపిణీ కోసం కట్టిన డిడిలను వాపస్ చేసిందని ఆయన అన్నారు ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. గొర్లు మేకలకు సంవత్సరానికి మూడుసార్లు నట్టల మందులు పంపిణీ చేస్తామని చెప్పి 20 నెలల నుండి నట్టల మందులు పంపిణీ చేయడం లేదని అలాగే వివిధ రోగాలకు వస్తున్న మందులు కూడా పంపిణీ చేయడం లేదని ఆయన అన్నారు ప్రభుత్వం వెంటనే గొర్ల పంపిణీ నగదు బదిలీ ద్వారా అమలు చేయాలని నట్టల మందు తో పాటు ఇతర మందులను కూడా వెంటనే ఉచితంగా పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు లేకుంటే గొల్ల కురుమలను సమీకరించి ఆందోళన చేస్తామని ఆయన హెచ్చరించారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మిర్యాల కుమార్. మండల కార్యదర్శి శెట్టి లింగయ్య ,కాడబోయిన రమేష్. ఏ. లింగయ్య. కాడ బోయిన రవి, మాజీ సర్పంచ్ కంచరవికుమార్ .మంగ చిన్న రవి, సీనియర్ పాత్రికేయులు ముదిగిరి ఓదెలు ,కుండే నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతి రెవెన్యూ సదస్సు దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించాలి

**ఇనుగుర్తి, ఆగస్టు 06, మేజర్ న్యూస్ (సూర్య):**



భూ భారతి రెవెన్యూ సదస్సులలో స్వీకరించిన దరఖాస్తుల పరిష్కార ప్రక్రియను పరిశీలించడానికి మహబూబాబాద్ జిల్లా రెవెన్యూ అడిషనల్ కలెక్టర్ కే.అనిల్ కుమార్ ఇనుగుర్తి మండల తాహసిల్దార్ కార్యాలయాన్ని బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన భూ భారతి రెవెన్యూ సదస్సు రికార్డులను మరియు పత్రాలను తనిఖీ చేశారు. భూ భారతి రెవెన్యూ సదస్సు ద్వారా వివిధ విభాగాల క్రింద స్వీకరించిన 1684 దరఖాస్తులలో సరైన పత్రాలు ఉండి ఆమోదయోగ్యమైన వాటిని త్వరితగతిన ఆమోదించి జిల్లా కలెక్టర్ కు పంపించాలని అన్నారు.ఆగస్టు 15లోగా రెవెన్యూ సదస్సులో స్వీకరించిన దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇనుగుర్తి తాహసిల్దార్ టీ.తరంగిణి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఎస్కే.బషీర్, సీనియర్ అసిస్టెంట్ నరసింహారావు, జూనియర్ అసిస్టెంట్లు భగవాన్,వినయ్,రజనీ కాంత్,స్నేహలత,రికార్డ్ అసిస్టెంట్లు రామ్ చంద్రు, సందీప్ లు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నులి పురుగుల నిర్మూలనపై అవగాహన

**దేవరుప్పుల ఆగస్టు 06 మేజర్ న్యూస్ (సూర్య):**



ఈ నెల 11న జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా నిర్వహించే అవగాహన ర్యాలీలో విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రవితేజ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా 1 నుంచి 19 ఏళ్ల వయసు వారందరికీ ఆల్బండజోల్ మాత్రలు వేయడం జరుగుతుందని ఉన్నారు. బుధవారం దేవరుప్పుల జిల్లా ప్రజా పరిషత్ సెకండరీ పాఠశాల విద్యార్థులకు నులిపురుగుల నిర్మూలనపై ప్రధానోపాధ్యాయులు విష్ణువర్ధన్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అర్హులైన పిల్లలకు నోటి మాత్రలు అందించడం జరుగుతుందన్నారు. దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతూ.. చికిత్స తీసుకుంటున్న వారికి మాత్రం నోటి మాత్రలు ఇవ్వడం జరగదన్నారు. ఆరోగ్య స్థితిని బట్టి, మిగిలిపోయిన పిల్లలకు మాప్ డే రోజున అందించడం జరుగుతుందని తెలిపారు. నులిపురుగుల ప్రభావంతో పిల్లలు రక్తహీనత, పోషకాల లోపం, ఆకలి లేకపోవడం, బలహీనత, ఆందోళన, కడుపునొప్పి, వికారం, విరేచనాలు బరువు తగ్గడం గ్రహించవచ్చని సూచించారు. పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, బహిరంగ మలవిసర్జన నివారించాలని కోరారు. నులిపురుగుల నివారణ వల్ల రోగ నిరోధక శక్తిని మెరుగుపరుస్తుందనీ పోషకాహార వినియోగాన్ని పెంచుతుందనీ రక్తహీనతను నియంత్రిస్తుందనీ నులిపురుగుల సంక్రమణను తగ్గిస్తుందనీ అన్నారు. అనంతరం ఏఎన్ఎం వసంత హ్యాండ్ వాష్ పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మనోజ్ ఉపాధ్యాయ బృందం ఆశ వర్కర్ అనిత తదితరులు పాల్గొన్నారు.

# సీపీఎస్ రద్దు కోసం పీఆర్టీయూ ఆధ్వర్యంలో మహాధర్నా

**మరిపెడ,ఆగస్టు 06,మేజర్ న్యూస్(సూర్య):**

ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని,ఇచ్చిన హామీ మేరకు సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని పీఆర్టీయూ మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి చాగర్లముడి శ్రీధర్ డిమాండ్ చేశారు.పీఆర్టీయూ మరిపెడ మండల శాఖ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు కీసర రమేష్ రెడ్డి,లింగాల మహేష్ గౌడ్ ఆధ్వర్యంలో బుధవారం మరిపెడ మండలంలో నిర్వహించిన సభ్యత్వ నమోదులో చాగర్లముడి శ్రీధర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ ప్రభుత్వం సీపీఎస్ ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయకుంటే సెప్టెంబర్ 1న పదివేల మంది ఉపాధ్యాయులతో పీఆర్టీయూ ఆధ్వర్యంలో ఇందిరాపార్క్ వద్ద మహా ధర్నా చేస్తామని ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి పిలుపునిచ్చారని తెలిపారు.అధిక సంఖ్యలో ఉపా ధ్యాయులు కదిలి వచ్చి ధర్నాలో పాల్గొనాలని శ్రీధర్ కోరారు.ఆగస్టు 15వ తేదీ లోపు పెండింగ్ బిల్లులన్నీ మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.త్వరలోనే ఉపాధ్యాయులకు హెల్త్ కార్డులు మంజూరు అవుతాయని చెప్పారు. డీఎస్సీ 2003 వారికి పాత పెన్షన్ విధానం వర్తింప చేయాలని కోరారు.ప్రతి ప్రాథమిక పాఠశాలకు హెచ్ఎం పోస్ట్ మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పీఆర్టీయూ మరిపెడ మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కీసర రమేష్ రెడ్డి,లింగాల మహేష్ గౌడ్,గౌరవ అధ్యక్షులు గుగులోత్ అర్జున్ నాయక్,రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు బాయగాని రాంమోహన్,రాష్ట్ర ఉపాధ్యక్షులు అబ్బూరి సునీల్ కుమార్,మండల బాధ్యులు శ్రీను,లెనిన్, శ్రీధర్,భరత్, సురేష్,కేదారి, రవి,జహీరుద్దీన్, వెంకటేశ్వరరావు, సందీప్, తదితరులు పాల్గొన్నారు.

